12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 13 సంచిక :48 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 22 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :48 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 22 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# నిత్యవసరాల ధరలకు కళ్లెం వేయండి

## అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- నిత్యవసరాల ధరల పెరుగుదలను నియంత్రించాలని సీఎం ఆదేశం
- ఎల్ నినో ప్రభావం ప్రజలపై పడకుండా చర్యలు తీసుకోవాలని సూచన
- పీఎం సూర్యఘర్ కనెక్షన్ల ఏర్పాటును వేగవంతం చేయాలన్న చంద్రబాబు
- ఇసుక, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం



రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించి, సామాన్య ప్రజలపై భారం పడకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ధరలు పెరుగుతున్నాయని, దాని ప్రభావం రాష్ట్రంపై పడకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్)పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

**పెన్ పవర్ డెస్క్:**ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బియ్యం, కందిపప్పు, ఉల్లి, వంటనూనె, పంచదార వంటి నిత్యావసరాల ధరలు పెరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతు బజార్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బియ్యం అమ్మకాలపై ఆయన ఆరా తీశారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని అధికారులు వివరించగా.. దీపావళి, సంక్రాంతి పండుగల సమయంలో కూడా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులో ఉంచే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మార్కెట్‌లో ఉల్లిపాయల సరఫరాను మరింత పెంచి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం

- మిగతా 2లో



# ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి.రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని

- మిగతా 2లో



# 1986 నుంచే నా దగ్గర రివాల్వర్ ఉంది

## మాజీ మంత్రి మల్లారెడ్డి కామెంట్స్ వైరల్

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తన రివాల్వర్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దసరా పండుగ ఆయుధ పూజలో పాల్గొన్న ఆయన.. రివాల్వర్ చూపిస్తూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. విజయదశమి సందర్భంగా హైదరాబాద్ బోయినపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తన రివాల్వర్‌కు పూజలు చేసిన అనంతరం

- మిగతా 2లో



# వాయు కాలుష్యం ఎఫెక్ట్.. మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ

**పెన్ పవర్ డెస్క్:** దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ పడగ విప్పుతోంది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ (లాు×) దిగజారడంతో 'సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (జాులువీ)' ఈ సీజన్‌లో తొలిసారి ఆంక్షలు విధించింది. దిల్లీ - ఎన్‌సీఆర్ పరిధిలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-1 (+=ుూ-1) నిబంధనలను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఏక్యూఎం ఛైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన దిల్లీ ఉన్నతాధికారులు, పలు ప్రభుత్వ ఏజెన్సీలతో సమీక్షా సమావేశం జరిగింది. నగరంలో వాయు కాలుష్య సమస్యలను సమీక్షించడంతో పాటు రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ చర్యల్ని బలోపేతం చేయడంపై చర్చించారు.

- మిగతా 2లో

# విజయనగరం కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ తేదీ మార్పు

- అక్టోబర్ 28కి బదులుగా 29న పోలింగ్ నిర్వహణ
- పైడితల్లి సిరిమాను ఉత్సవం కారణంగా ఎస్ఈసీ నిర్ణయం
- అక్టోబర్ 30న యథాతథంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ



విజయనగరం నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ తేదీలో మార్పు జరిగింది. ముందుగా ప్రకటించినట్లు అక్టోబర్ 28న కాకుండా, అక్టోబర్ 29న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) స్పష్టం చేసింది. ప్రసిద్ధ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవం కారణంగా ఈ నిర్ణయం

- మిగతా 2లో

## మంగళగిరిలో వైసీపీకి షాక్.. లోకేశ్ సమక్షంలో

# టీడీపీలో చేరిన కీలక నేత

- మంగళగిరిలో టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు
- మంత్రి లోకేశ్ సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ నేత రజనీకాంత్
- స్థానిక ఎన్నికల్లోనూ భారీ మెజార్టీతో గెలవాలని పిలుపు
- మంగళగిరిలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న లోకేశ్
- రజనీకాంత్‌తో పాటు టీడీపీ తీర్థం పుచ్చుకున్న 25 కుటుంబాలు

- మిగతా 2లో





# హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు

## పంతంగి వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు

- దసరా సెలవులు ముగియడంతో పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీ రద్దీ
- హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలతో కిక్కిరిసిన టోల్‌గేట్
- స్కూళ్లు, కాలేజీలు తిరిగి ప్రారంభం కావడంతో ఒక్కసారిగా పెరిగిన రద్దీ
- 12 టోల్ బూతులు తెరిచి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న అధికారులు
- చిట్యాల, చౌటుప్పల్ వద్ద నిర్మాణ పనులు కూడా ట్రాఫిక్‌కు కారణంగా గుర్తింపు

- మిగతా 2లో

# జగన్ ఒక క్రిమినల్ లిటిగెంట్

## చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు

- పిటిషన్లతో ఎన్నికలు, అభివృద్ధిని వైసీపీ అడ్డుకుంటోందని ఆరోపణ
- జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకోవాలని నేతలకు సూచన
- క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అభ్యర్థులు, బూత్ స్థాయి కార్యకర్తలతో బుధవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయాల్లో జగన్ లాంటి 'క్రిమినల్ లిటిగెంట్లు' ఉండటం అత్యంత ప్రమాదకరమని వ్యాఖ్యానించారు.తానే విధ్వంసానికి పాల్పడి, తానే కోర్టుకు వెళ్లే వికృత ఆలోచనలు జగన్‌కే వస్తాయని చంద్రబాబు అన్నారు. వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ, అభివృద్ధిని, ఎన్నికలను అడ్డుకోవడమే

- మిగతా 2లో



# ఉద్ధవ్‌పై ఎన్డీయే ఎదురుదాడి..

## 'అధికార మార్పిడి' వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

- అధికార మార్పిడి కోసమే వచ్చామన్న ఉద్ధవ్ థాకరే
- కాషాయం తమ గుర్తింపు అని, ఎవరూ దొంగిలించలేరని వ్యాఖ్య
- ఉద్ధవ్ వ్యాఖ్యలపై ఎన్డీయే కూటమి నేతల తీవ్ర స్పందన
- థాకరే హిందుత్వంపై ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని బీజేపీ, శివసేన ఆరోపణ
- ఈ వ్యాఖ్యలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని ఎన్డీయే స్పష్టం

- మిగతా 2లో

# 'నేనేం ట్రావెల్ ఏజెంట్‌ను కాదు'.. రాహుల్ పర్యటనపై శశిథరూర్

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై వస్తున్న వార్తలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ ఆసక్తికరంగా స్పందించారు. రాహుల్ పర్యటన

- మిగతా 2లో




# వేరే దేశానికి యురేనియం తరలించే ప్రసక్తే లేదు: ఇరాన్

పశ్చిమాసియాలో ఘర్షణలు ముగించేలా అమెరికా - ఇరాన్ మధ్య పాకిస్థాన్ రాయబారం కొనసాగిస్తూనే ఉంది. సంధిపై ముందుకెళ్లే

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# బెజవాడలో వైసీపీ థర్డ్ ప్లేస్ లోకా ?

విజయవాడ ఏపీలో రాజకీయ గుండె కాయ లాంటిది అన్నది తెలిసిందే. రాజకీయ రాజధానిగా ఈ నగరానికి పేరుంది. ఈనాటి మాట కాదు, వందేళ్ళకు పూర్వం నుంచే ఈ నగరానికి ఆ ఘనత ఉంది. దానికి కారణం అన్ని ప్రాంతాలకు మధ్యన ఉండడం భౌగోళికంగా కీలకమైన అంశం. అలాగే చైతన్యవంతులైన ఓటర్లు ఇక్కడ ఎక్కువగా ఉంటారు. రాజకీయ వేడి కూడా అలాగే ఉంటుంది. బెజవాడలో ప్రధాన సామాజిక వర్గాల ఆధిపత్యం కూడా కొనసాగుతూ వస్తుంది. పార్టీలు కాలాలు రాజకీయాలు వేరు అయినా ఆ సామాజిక వర్గాలు మాత్రం ఎపుడూ ఫోర్ ఫ్రంట్ లోనే ఉంటాయి. రేసులో ఎపుడూ టాప్ చైర్ కోసం దూకుడు చేస్తూనే ఉంటాయి.

**రంగంలోకి రాధా :**

ఈ నేపథ్యం నుంచి చూసినపుడు బెజవాడ కార్పోరేషన్ రాజకీయం ఇపుడు మచి హీట్ మీద ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలి విడతలో ఈ నెల 28న జరిగే ఎన్నికలలో బెజవాడ మీదనే ఏపీ మొత్తం ఫోకస్ ఉంది. దానికి కారణం ఇక్కడ వంగవీటి రంగా కుమారుడు రాధా దాదాపు 12 ఏళ్ళ తరువాత ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం. ఆయన చివరి సారిగా 2014లో వైసీపీ తరఫున విజయవాడ తూర్పు అసెంబ్లీ సీటుకు పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. ఆ తరువాత 2019, 2024లలో పోటీ చేయలేదు. దాంతో పాటు విజయవాడ నగరం మొత్తాన్ని ప్రభావితం చేసే మేయర్ సీటుకు రాధా ఫోకస్ చేయడం కూడా అతి పెద్ద రాజకీయ చర్చగా ఉంది. ఆయన రాష్ట్ర మంత్రి అవుతారని అంతా ఆశిస్తున్న వేళ మేయర్ గా బరిలోకి దిగడం ఏమిటి అన్నది కూడా అంతా చర్చిస్తున్నారు. అయితే మేయర్ పదవి కూడా మామూలుది కాదు కాబట్టి రాధా డెసిషన్ ఓకే అంటూ మద్దతుదారులు అయితే యమ జోరు మీద ప్రచారం చేస్తున్నారు.

**ఏబీవీ ఎంట్రీతో :**

రాధా పోటీకి దిగడమే ఒక సర్ ప్రైజ్ అనుకుంటే మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు మేయర్ పదవికి పోటీ పడడం మరో సర్ ప్రైజ్ గా ఉంది. ఏబీవీ రాష్ట్ర స్థాయిలో పేరున్న అధికారి. ఆయన వచ్చే ఎన్నికల్లో ఎంపీగా కానీ ఎమ్మెల్యేగా కానీ పోటీ చేస్తారు అని అంతా అనుకున్నారు. కానీ ఆయన మేయర్ కి పోటీ అంటూ సంచలనం సృష్టించారు. అలాగే ఇండిపెండెంట్ గా అని మరో సర్ ప్రైజ్ ఇచ్చారు. దాంతో ఏబీవీ పోటీ కూడా ఆసక్తిని పెంచుతోంది. ఏబీవీ రాజకీయ నాయకుడు కాదు, కానీ ఆయన పోటీ మీద ఎందుకు అంత ఆసక్తి అంటే ఆయన సీనియర్ మోస్ట్ అధికారిగా పనిచేసిన వారు. ఇక ఆయన పదవిలో ఉండగా ఒక పార్టీ నుంచి రాజకీయ విమర్శలు ఎదుర్కొన్నారు. ఆయన ఇపుడు రేసులోకి దిగడంతో ఆయనకు మద్దతు ఏ వైపు నుంచి వస్తుంది అన్నది కూడా చర్చగానే ఉంది. అయితే ఇక్కడ రాజకీయంతో పాటు సామాజిక సమీకరణలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ముందే చెప్పుకున్నట్లుగా బెజవాడ అనగానే రెండు ప్రధాన సామాజిక వర్గాల ఆధిపత్యం ఎపుడూ ఉంటుంది. అలా ఒక బలమైన సామాజిక పక్షానికి చెందిన ఏబీవీ పోటీకి దిగడంతో ఎవరికి దెబ్బ ఏమిటి అన్నది కూడా చర్చగా ఉంది.

**వైసీపీ సంగతేంటి :**

ఇక వైసీపీ అయితే కూటమి ఎత్తుకు పై ఎత్తు వేయాలని చూసింది. ఒక దశలో యువ నేత దేవినేని అవినాష్ ని రంగంలోకి దించాలనుకుంది. కానీ అది కుదరలేదు, దాంతో రాయన భాగ్యలక్ష్మిని పోటీకి రెడీ చేసింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ అన్న కార్డుతో వైసీపీ రంగంలో ఉంది. అయితే కూటమి వర్సెస్ వైసీపీ అన్నపుడు ఎంతో కొంత ఓటు వైసీపీకి పడేది. కానీ ఇపుడు ఏబీవీ రంగంలో ఉండడంతో వైసీపీకి మరింత ఇబ్బందికరమైన పరిస్థితి అని అంటున్నారు. గత ఎన్నికల్లో వార్డు కార్పోరేటర్ గా గెలిచి మేయర్ అయ్యారు ఆమె. దాంతో ఆమె నగరం మొత్తానికి మేయర్ గా కొంత వరకూ పరిచయం ఉన్నా రాజకీయ పట్టు ఆ విధంగా లేదని అంటున్నారు. మరో వైపు చూస్తే ఏబీవీ కూడా గెలుపు సంగతి పక్కన పెడితే తనకు భారీగా ఓట్లను దక్కించుకునే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు అని అంటున్నారు. ఒక బలమైన సామాజిక వర్గం దన్నూ మద్దతు కూడా దక్కవచ్చు అన్న చర్చ సైతం సాగుతోంది. ఈ విధంగా సాగే పోరులో వైసీపీ కచ్చితంగా ఇరాకాటంలో పడి మూడవ ప్లేస్ లోకి వెళ్తుందా అన్న చర్చ సాగుతోంది. అదే జరిగితే ఏబీవీ ఓడినా రన్నరప్ గా హిట్ అవుతారు. వైసీపీ రాజకీయ రాజధానిలో చేదు ఫలితాలను అందుకోవాల్సి వస్తుంది. మరి ఆ పరిస్థితి తలెత్తకుండా వైసీపీ ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది అన్నదే చూడాల్సి ఉంది.

# విజయనగరం కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ తేదీ మార్పు

- మొదటి పేజి తరువాయి

తీసుకున్నట్లు తెలిపింది. విజయనగరంలో అక్టోబర్ 27న సిరిమాను ఉత్సవం జరగనుంది. ఈ ఉత్సవానికి సుమారు 4 నుంచి 5 లక్షల మంది భక్తులు హాజరవుతారని జిల్లా యంత్రాంగం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో భద్రతా సిబ్బంది కేటాయింపు, ట్రాఫిక్ నియంత్రణ వంటి పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని, అందువల్ల పోలింగ్ తేదీని మార్చాలని జిల్లా కలెక్టర్ ఎస్ఈసీకి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని పరిశీలించిన ఎస్ఈసీ, పోలింగ్‌ను ఒక రోజు వాయిదా వేసింది. కొత్త షెడ్యూల్ ప్రకారం, అక్టోబర్ 29న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మాత్రం ముందుగా ప్రకటించినట్లే అక్టోబర్ 30న ఉదయం 8 గంటల నుంచి యథాతథంగా కొనసాగుతుంది. ఒకవేళ ఎక్కడైనా రీ-పోలింగ్ అవసరమైతే, దానిని అక్టోబర్ 30న నిర్వహిస్తారు. రీ-పోలింగ్ పూర్తయ్యే వరకు తుది ఫలితాలు ప్రకటించవద్దని జిల్లా అధికారులకు ఎస్ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇక ఎన్నికల ప్రచార గడువులో ఎలాంటి మార్పు లేదు. ఇతర పట్టణ స్థానిక సంస్థలతో పాటే విజయనగరంలోనూ అక్టోబర్ 26 సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనుంది.

### మంగళగిరిలో వైసీపీకి షాక్.. లోకేశ్ సమక్షంలో

# టీడీపీలో చేరిన కీలక నేత

మంగళగిరి నియోజకవర్గంలో అధికార తెలుగుదేశం పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, గుంటూరు పార్లమెంట్ వైసీపీ ఉపాధ్యక్షుడు వడ్డేశ్వరపు రజనీకాంత్ తన మద్దతుదారులతో కలిసి టీడీపీలో చేరారు. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆయనకు, మరో 25 కుటుంబాలకు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. "2024 సార్వత్రిక ఎన్నికల కంటే స్థానిక ఎన్నికల్లోనే ఎక్కువ మెజార్టీ సాధించాలి. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఎన్డీయే పక్షాన నిలబడటమే మనకు శ్రీరామరక్ష. అప్పుడే మనం అనుకున్న అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. గత పదేళ్ల పాలనను, తన రెండున్నరేళ్ల పనితీరును బేరీజు వేసుకుని ప్రజలు ఓటు వేయాలని లోకేశ్ కోరారు. మంగళగిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ, ఆసుపత్రి, కమ్యూనిటీ భవనాలు,

పార్కులు వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అహర్నిశలు పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మాజీ ఎంపీపీ అయిన రజనీకాంత్‌తో పాటు, చిలువూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు తోటకూర సీతారామయ్య, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ యాళ్ల జయలక్ష్మి, ఇతర టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు

దసరా పండుగ సెలవులు ముగియడంతో నగరవాసులు తిరుగు ప్రయాణం పట్టారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) వాహనాలతో కిక్కిరిసిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద బుధవారం మధ్యాహ్నం నుంచి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగ కోసం సొంతూళ్లకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ప్రజలు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరడంతో టోల్‌గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలు బారులు తీరాయి. కొన్ని సమయాల్లో అర కిలోమీటరు వరకు వాహనాలు నిలిచిపోయాయి. రద్దీని తగ్గించేందుకు అధికారులు హైదరాబాద్ వైపు ఉన్న 18 టోల్ బూత్‌లకు గాను 12 తెరిచి వాహనాలను పంపించారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉన్నప్పటికీ, వాహనాల తాకిడి అధికంగా ఉండటంతో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. దీనికి తోడు, చిట్యాల, చౌటుప్పల్ వద్ద జరుగుతున్న అండర్‌పాస్, వంతెన నిర్మాణ పనులు కూడా వాహనాల రాకపోకల వేగానికి అడ్డంకిగా మారాయి.

అక్టోబర్ 22 నుంచి పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానుండటంతో కుటుంబసభ్యులు, ఉద్యోగులు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడం రద్దీకి ప్రధాన కారణంగా తెలుస్తోంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు టోల్ ప్లాజా సిబ్బందితో పాటు పోలీసులు, హైవే సిబ్బంది రంగంలోకి దిగారు. అదనపు సిబ్బందిని

నియమించి ఫాస్టాగ్ ప్రాసెసింగ్‌ను వేగవంతం చేశారు. కీలక కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు ఉండి వాహనాలను క్రమబద్ధీకరించారు. చిన్నపాటి జాప్యాలు మినహా ఎటువంటి పెద్ద ప్రమాదాలు జరగలేదని, ట్రాఫిక్ ప్రవాహం నిలకడగా కొనసాగిందని అధికారులు తెలిపారు.

పండుగకు వెళ్లే సమయంలోనూ ఇదే తరహా రద్దీ కనిపించింది. అక్టోబర్ 17న 24 గంటల వ్యవధిలో ఈ టోల్‌ప్లాజా నుంచి సుమారు 52,000 వాహనాలు వెళ్లాయి. అంటే నిమిషానికి సగటున 36 వాహనాలు రహదారిని దాటాయి. రాత్రి వరకు రద్దీ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రయాణ సమయాన్ని అంచనా వేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉద్ధవ్‌పై ఎన్డీయే ఎదురుదాడి..

శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే చేసిన 'అధికార మార్పిడి', 'కాషాయ గుర్తింపు' వ్యాఖ్యలపై ఎన్డీయే కూటమి నేతలు తీవ్రంగా స్పందించారు. ఆయన మాటలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని, తిరస్కరించడం ఖాయమని స్పష్టం చేశారు. ముంబైలోని చరిత్రాత్మక ఛత్రపతి శివాజీ మహారాజ్ పార్క్‌లో దసరా సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఉద్ధవ్ థాకరే ఈ వ్యాఖ్యలు చేశారు.

**అసలేం జరిగింది?**

దసరా ర్యాలీలో ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ.. తాము అధికార మార్పిడి కోసమే ఇక్కడకు వచ్చామని ప్రకటించారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించిన ఏ ప్రభుత్వాన్నైనా మార్చాల్సిందేనని అన్నారు. "కాషాయం మా గుర్తింపు. దానిని ఎవరూ మా నుంచి దొంగిలించలేరు. ఈ పవిత్ర కాషాయ పతాకాన్ని మహారాష్ట్ర అసెంబ్లీపైనే కాకుండా, ఢిల్లీ పీఠంపై కూడా ఎగరేయాలి" అని ఉద్ఘాటించారు.

**ఎన్డీయే నేతల ఘాటు స్పందన**

ఉద్ధవ్ థాకరే వ్యాఖ్యలపై ఎన్డీయే నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు. బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ "ఉద్ధవ్ ప్రసంగంలో 'ఆపరేషన్ టైగర్ 3' భయం స్పష్టంగా కనిపించింది. హిందుత్వాన్ని వదిలిపెట్టాననే పశ్చాత్తాపం ఆయన మాటల్లో కొట్టొచ్చినట్లు కనపడింది. అందుకే పదేపదే కాషాయం అనే పదాన్ని, ఛత్రపతి శివాజీ మహారాజ్ పేరును ఉచ్ఛరించారు" అని అన్నారు. సనాతన ధర్మాన్ని కించపరుస్తూ, కాషాయానికి ఉగ్రవాదాన్ని ముడిపెట్టే రాహుల్ గాంధీతో చేతులు కలపడం, అఫ్జల్ గురును కీర్తించే ఉమర్ ఖలీద్ వంటి వారికి మద్దతివ్వడం ఉద్ధవ్ థాకరే ద్వంద్వ వైఖరికి నిదర్శనమని రామ్ కదమ్ విమర్శించారు.

శివసేన అధికార ప్రతినిధి షైనా ఎన్సీ స్పందిస్తూ, "ఉద్ధవ్ 'స్కార్ఫ్ ధరించే' హిందుత్వం వద్దంటున్నారు. కానీ 2019లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పుడు 'టోపీ ధరించే' హిందుత్వాన్ని స్వీకరించారు కదా?" అని ప్రశ్నించారు. "బాలాసాహెబ్ థాకరే గర్వంగా హిందువులమని చెప్పమన్నారు. కానీ ఉద్ధవ్ మాత్రం గర్వంగా అధికార మార్పిడి కోసం పనిచేయాలని చెబుతున్నారు. ఒకరిది నిజమైన హిందుత్వం అయితే, మరొకరిది నకిలీ సెక్యులరిజం" అని ఆమె తెలిపారు. శివసేన రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవరా మాట్లాడుతూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు, పౌరులకు ఉంటుందని, అయితే ఉద్ధవ్ ఉపయోగించిన భాష ఆమోదయోగ్యం కాదని అన్నారు. "ఫ్రాన్స్, అల్బేనియా, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలతో పరిస్థితులను పోల్చడం ద్వారా అశాంతి, హింసను ప్రేరేపించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని భారత ప్రజలు ఎప్పటికీ అంగీకరించరు. మార్పు తీసుకురావాలనుకుంటే ఎన్నికల ద్వారా, ప్రజల ఓట్లతో రావాలి కానీ ఇలా కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

# 'నేనేం ట్రావెల్ ఏజెంట్‌ను కాదు'.. రాహుల్ పర్యటనపై శశిథరూర్

- మొదటి పేజి తరువాయి

గురించి మీడియా ప్రశ్నించగా, "నేనేమీ ట్రావెల్ ఏజెంట్‌ను కాదు" అంటూ ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. బుధవారం తిరువనంతపురంలో శశిథరూర్ విలేకరులతో మాట్లాడుతూ "నేను ట్రావెల్ ఏజెంట్‌ను కాదు. ఆ ప్రశ్న నన్ను అడగటంలో అర్థం లేదు. నేను ఢిల్లీ వదిలి ఇక్కడికి ఎందుకు వచ్చాను? ప్రతి వ్యక్తికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. కాబట్టి, నేను ఆ విషయంపై వ్యాఖ్యానించలేను" అని స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్)కు వ్యతిరేకంగా ఢిల్లీలో విపక్షాలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడంపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. రాహుల్ వియత్నాం వెళ్తున్న విమానంలో ఉన్నారంటూ ఒక వీడియోను బీజేపీ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. నిరసనలతో బాగా అలసిపోయినందువల్లే ఆయనకు విశ్రాంతి అవసరమైందని బీజేపీ నేత షానవాజ్ హుస్సేన్ ఎద్దేవా చేశారు. అయితే, రాహుల్ గాంధీ పర్యటనను కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ సమర్థించారు. ప్రధాని సహా ఇతర నేతలు విదేశాలకు వెళ్లడం లేదా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని నిలదీశారు. విదేశాల్లో రాహుల్ విద్యార్థులతో, మేధావులతో సమావేశమవుతారని, ఇంటర్వ్యూలు ఇస్తారని ఆయన గుర్తుచేశారు.

## నిత్యవసరాల ధరలకు కళ్లెం వేయండి

- మొదటి పేజి తరువాయి

కింద ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈ పథకం అమలులో జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో ఉన్నామని, దీన్ని మరింత మెరుగుపరచాలన్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మరో తొమ్మిది లక్షల కనెక్షన్లు ఏర్పాటు చేయాల్సి ఉందని, దీని కోసం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.

ఇసుక సరఫరాలోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం సూచించారు. పాలనలో టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే తక్షణమే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాలని చంద్రబాబు అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- మొదటి పేజి తరువాయి

ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

## జగన్ ఒక క్రిమినల్ లిటిగెంట్

- మొదటి పేజి తరువాయి

ఆ పార్టీ పనిగా పెట్టుకుందని విమర్శించారు. కేవలం స్థానిక ఎన్నికలనే కాకుండా, మెగా డీఎస్సీ, అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వందల సంఖ్యలో పిటిషన్లు వేశారని ఆరోపించారు. ఓటరు జాబితా, బీసీ రిజర్వేషన్లపైనా కోర్టులకు వెళ్లి ఎన్నికల ప్రక్రియను అడ్డుకున్నారని గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తాము మంచి అభ్యర్థులను ఎంపిక చేస్తుంటే, వైసీపీ మాత్రం విధ్వంసకారులను బరిలోకి దించుతోందని ఆరోపించారు. బెంగళూరులో కూర్చొని జగన్ విధ్వంస రచనలు చేస్తున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి గుండాలను దించేందుకు కుట్రలు పన్నుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారానికి వారం రోజులే సమయం ఉందని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరిస్తూనే, వైసీపీ అరాచకాలను, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. వికృత మనస్తత్వం ఉన్నవారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# వేరే దేశానికి యురేనియం తరలించే ప్రసక్తే లేదు: ఇరాన్

- మొదటి పేజి తరువాయి

క్రమంలో తమ షరతులను పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ఇరాన్ స్పష్టంగా చెప్పింది. తాము శుద్ధి చేసిన యురేనియాన్ని వేరే దేశానికి తరలించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. "శుద్ధి చేసిన యురేనియంలో ఒక్క గ్రాము కూడా ఇరాన్ నుంచి బయటకు వెళ్లదు. మాకు నమ్మకం కుదిరేలా అమెరికా చర్యలు తీసుకునే వరకు ఎలాంటి చర్చలు ఉండవు. ఇరాన్ విధించిన అన్ని షరతులను నెరవేర్చడంతోనే ఆ చర్చల ప్రక్రియ ప్రారంభం కావాలి" అని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహసెన్ రెజాయీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మధ్యవర్తిత్వం కోసం ఇరాన్ వెళ్లిన జనరల్ మునీర్‌కు మొహసెన్ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

**అప్పటి వరకు హర్మూజ్ మూసే ఉంటుంది..**

"హర్మూజ్ జలసంధి విషయంలో ఎలాంటి గందరగోళ వైఖరి లేదు. అమెరికా మా షరతులు అంగీకరించేంత వరకు హర్మూజ్ మూసే ఉంటుంది. ఇప్పటికే వెళ్తున్న మార్గాల్లో ఓడలకు సమస్యలు ఎదురవుతాయి. గత హామీలను అమెరికా గౌరవించేవరకు కొత్తగా చర్చలు ఏమీ ఉండవు" అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ (సూఎఘ్ంాతీుస్రప్తష్టఱ) ఓ ఇంటర్వ్యూలో పునరుద్ఘాటించారు.

# 1986 నుంచే నా దగ్గర రివాల్వర్ ఉంది

- మొదటి పేజి తరువాయి

ఆయన తన తుపాకీకి సంబంధించిన కొన్ని పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. తానున్న ఈ రివాల్వర్‌ను 1986లో సింగపూర్‌లో కేవలం 3 వేల రూపాయలకే కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ ఆయుధాన్ని కేవలం తన ఆత్మరక్షణ కోసమే దగ్గర ఉంచుకున్నానని ఆయన స్పష్టం చేశారు. దీనికి అప్పట్లోనే ఆల్ ఇండియా లైసెన్స్ పర్మిషన్ తీసుకున్నానని, 40 ఏళ్లుగా ఈ రివాల్వర్ తన వద్దే భద్రంగా ఉందని చెప్పారు.

## వాయు కాలుష్యం ఎఫెక్ట్.. మళ్లీ ఆంక్షల చట్రంలోకి ఢిల్లీ

- మొదటి పేజి తరువాయి

ఢిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది. వాయు నాణ్యత మరింతగా క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్ఏపీ-1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రాప్-1 కింద హోటళ్లు, రెస్టారంట్లలో ఇంధనంగా బొగ్గు, వంట చెరకు వినియోగం నిషేధం, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే డీజిల్ జనరేటర్ల వాడకానికి అనుమతించడం వంటి ఆంక్షలను అమలు చేస్తున్నట్లు పేర్కొంది.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఎన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# అగ్రివోల్టాయిక్స్‌తో రైతులకు అదనపు ఆదాయం



**న్యూఢిల్లీ: పెన్ పవర్, అక్టోబర్, 21,**

వ్యవసాయంతో పాటు సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించడమే అగ్రివోల్టాయిక్స్ ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.న్యూఢిల్లీలో అక్టోబర్ 21 నుంచి 23 వరకు ఏడవ అగ్రివోల్టాయిక్స్ ప్రపంచ సదస్సు నిర్వహిస్తున్నారు. ఒకే భూమిలో పంటల సాగుతో పాటు సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా రైతుల ఆదాయం పెంచవచ్చని తెలిపారు.
ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం తదుపరి దశలో అగ్రివోల్టాయిక్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నారు. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థనుబలోపేతంచేయవచ్చని పేర్కొన్నారు.రైతుల భూమి హక్కులను కాపాడుతూ, వ్యవసాయానికి ఆటంకం కలగకుండా సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్రివోల్టాయిక్స్ ద్వారా స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తితో పాటు రైతుల ఆదాయం పెంపు, గ్రామీణ ఉపాధి అవకాశాల కల్పన,వికసితభారతలక్ష్యసాధనకుదోహదపడుతుం దని కేంద్ర మంత్రులు వెల్లడించారు.

# పేట ఎంపీడీవో కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**-రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ హెచ్చరిక**

**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 21 :**

చిలకలూరిపేట : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రస్తుతం పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు, నాయకులు గుంపులుగా గుమిగూడటం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేశారు. నామినేషన్ల కేంద్రం వద్దకు ర్యాలీలుగా రావడానికి అనుమతి లేదని, అభ్యర్థులు తమ వాహనాలనుకార్యాలయానికి 100 మీటర్ల దూరంలోనే



నిలపాలని ఆదేశించారు. అలాగే నామినేషన్ కేంద్రం లోపలికి అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలను ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోలీసు అమరవీరుల సంస్మరణ సభ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**గుంటూరు:పెన్ పవర్, అక్టోబర్, 21,**

గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కుమార్ విశ్వజిత్ ఐపీఎస్, ఐజీ బి.వి. రామిరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సంస్మరణ సభలో పోలీసు శాఖకు చెందిన క్రీడాకారులు పాల్గొని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.
దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించే క్రమంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ప్రజలు



ప్రశాంతంగా జీవించేందుకు, సమాజంలో శాంతిభద్రతలు నెలకొల్పేందుకుపోలీసులు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈకార్యక్రమంలోఅసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ మల్లికార్జునరావు, టి.కె. చారి, కె. రమేష్,



శ్రీ ఎస్. ఈశ్వరరావుతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 350 మంది సిబ్బంది ఈ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవా స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఈ సంస్మరణ సభ నిర్వహించారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీకి అనర్హత కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

**విజయవాడ: పెన్ పవర్, అక్టోబర్, 21,**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల వ్యయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యయ పరిశీలకులు ఎం. శివ ప్రసాద్ స్పష్టం చేశారు. ఎన్నికల ఖర్చుల్లో నిబంధనలను ఉల్లంఘించినా, నిర్ణీత గడువులోగా తుది వ్యయ లెక్కలు సమర్పించకపోయినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.బుధవారం విజయవాడ కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీశతో కలిసి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జగ్గయ్యపేట, నందిగామ, కొండపల్లి, తిరువూరు ప్రాంతాలకు చెందిన సహాయ వ్యయ పరిశీలకులు, వ్యయ పర్యవేక్షణ బృందాలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకులు ఎం. శివ ప్రసాద్ మాట్లాడుతూ.. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థికి గరిష్ఠంగా 25 లక్షల రూపాయలు, కార్పొరేటర్ అభ్యర్థికి 10 లక్షల రూపాయల వ్యయ పరిమితి ఉందని తెలిపారు. నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, కొండపల్లి మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్ అభ్యర్థికి 20 లక్షల రూపాయలు, వార్డు సభ్యుల అభ్యర్థులకు 7 లక్షల 50 వేల రూపాయల వరకు ఖర్చు చేసేందుకు పరిమితి ఉందని వివరించారు. నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్ అభ్యర్థికి 10 లక్షల రూపాయలు, వార్డు సభ్యుల అభ్యర్థికి 5 లక్షల రూపాయల వ్యయ పరిమితి ఉన్నట్లు పేర్కొన్నారు.



నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి తుది ఫలితాలు వెలువడే వరకు ప్రతిరోజూ ఎన్నికల ఖర్చులను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.వాహనాలు, ర్యాలీలు, మైకులు, జెండాలు, టోపీలు, ప్రచార సామగ్రి,వార్తాపత్రికల ప్రకటనలు తదితర ఖర్చులన్నింటినీ నిర్దేశిత నమూనాల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థి స్వయంగా చేసిన ఖర్చులతో పాటు ఎన్నికల ఏజెంట్, రాజకీయ పార్టీ లేదా ఇతరులు అభ్యర్థి తరఫున చేసిన ఖర్చులను కూడా అభ్యర్థి ఎన్నికల వ్యయ ఖాతాలోనే నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.
ఎన్నికల ఫలితాలు ప్రకటించేలోపే అభ్యర్థుల వ్యయ రిజిస్టర్లను కనీసం మూడు పర్యాయాలు తనిఖీ చేస్తామని వెల్లడించారు. ఈ తనిఖీల సమయంలో అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు సంబంధిత బిల్లులు, రసీదులు, ఇతర ఆధారాలతో హాజరుకావాలని సూచించారు. తనిఖీల్లో లోపాలు గుర్తించి నోటీసులు జారీ చేస్తే నిర్ణీత గడువులోగా వివరణ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు.
ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా, అంటే డిసెంబర్ 13, 2026లోపు తుది ఎన్నికల వ్యయ ఖాతాలను సంబంధిత సహాయ వ్యయ పరిశీలకులకు సమర్పించాలని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యయ పరిమితులను ఉల్లంఘించినా, తుది వ్యయ లెక్కలను గడువులోగా సమర్పించకపోయినా నిబంధనల ప్రకారం మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.
కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో సహాయ వ్యయ పరిశీలకులు, వ్యయ పర్యవేక్షణ బృందాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల ఖర్చుల లెక్కింపులో పూర్తి పారదర్శకత పాటించాలని, అభ్యర్థులు చేసే ఖర్చులను ఎప్పటికప్పుడు సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేసేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.
ఎన్నికల వ్యయ నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

# మొదటిరోజు రెండు ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు

**పెన్ పవర్ కారంపూడి అక్టోబర్ 21 :--**

కారంపూడి మండలంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. దీంతో భారీ బందోబస్తుతో స్థానిక ఎంపీటీసీ ఎన్నికల్లో మొదటి రోజు టిడిపి తరఫున రెండు నామినేషన్లు దాఖలుఅయినవి.మొదటిఎంపిటిసినామినేషన్‌చిన్నకొదమండ్లగ్రామానికి చెందిన గురుమెల్ల సౌజన్య(27),చిన్నగార్లపాడుఎంపీటీసీగానామినేషన్ దాఖలు చేశారు.రెండో నామినేషన్ చింతపల్లి గ్రామానికి చెందిన గమిడీ శ్రీనివాసరావు(45) చింతపల్లి ఎంపీటీసీగానామినేషన్ దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారి కేవీఎన్ ఉపేంద్ర కుమార్‌రెండునామినేషన్‌పత్రాలనుఅందుకున్నారు .కారంపూడి మండలంలో 144 సెక్షన్ అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తును సిఐ భాస్కరరావు,ఎస్సై వాసు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో గంట శ్రీనివాసరెడ్డి, ఏపీఓ కట్ట నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ బాబురావు, పలువురు అధికారులు వున్నారు.





# గుంటూరు మున్సిపల్ ఎన్నికలు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి కమిషనర్ కె. మయూర్ అశోక్



**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 21,**

నగరపాలక సంస్థ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నగర కమిషనర్, అదనపు ఎన్నికల ప్రాధికార సంస్థ అధికారి కె. మయూర్ అశోక్ స్పష్టం చేశారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చని, అయితే ఎవరికి ఓటు వేశారనే విషయాన్ని గోప్యంగా ఉంచాలని సూచించారు. ఎన్నికల విధులను ఎలాంటి పక్షపాతం లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారాలు, రాజకీయ సభలు, నిరసనలు, ర్యాలీలలో పాల్గొనరాదని హెచ్చరించారు. తమ అధికారిక హోదాను ఏ రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూలంగా ఉపయోగించకూడదని తెలిపారు.
అలాగే, వాహనాలు, నివాస గృహాలు, వ్యక్తిగత దుస్తులపై రాజకీయ పార్టీల గుర్తులు లేదా రంగులను ప్రదర్శించరాదని, ఏ అభ్యర్థికీ ఎన్నికల, పోలింగ్ లేదా ఓట్ల లెక్కింపు ఏజెంట్లుగావ్యవహరించకూడదని పేర్కొన్నారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే ఉద్యోగులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉందని, అభ్యర్థికి ఎన్నికల ఏజెంట్‌గా వ్యవహరిస్తే మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చని తెలిపారు.
అదేవిధంగా, పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకోవడం, ఓటర్లను బెదిరించడం వంటి తీవ్రమైన ఎన్నికల నేరాలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.
ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాల ప్రకారం విధులను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించే ఉద్యోగులకు ప్రభుత్వం, ఎన్నికల ప్రాధికార సంస్థ తరఫున పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించి సహకరించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ కోరారు.

# వేటపాలెం మండలంలో తొలిరోజు నిల్ నామినేషన్లు
## ఎంపీటీసీ ఎన్నికలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు

**వేటపాలెం, అక్టోబరు 21, (పెన్ పవర్ ) :**

ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ తొలిరోజు వేటపాలెం మండలంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ల స్వీకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ, అభ్యర్థులెవరూ నామినేషన్లు సమర్పించేందుకు ముందుకు రాలేదు.ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు గడువు ఉండటంతో, తొలిరోజు నామినేషన్లు నిల్ కావడం గమనార్హం. ఇంకా రెండు రోజుల సమయం ఉండటంతో తదుపరి రోజుల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఊపందుకుంటుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# జాతీయ సరస్ మేళాను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 21,**

విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేళా ప్రాంగణంలోని వివిధ స్టాళ్లను సందర్శించి, దేశవ్యాప్తంగా వచ్చిన స్వయం సహాయక సంఘాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉత్పత్తుల తయారీ విధానం, నాణ్యత, ధరలు, విక్రయాల వివరాలను స్టాళ్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి మాట్లాడి, మేళాలో విక్రయాలు ఎలా సాగుతున్నాయి, మహిళా సంఘాలకు తగిన వ్యాపార అవకాశాలు లభిస్తున్నాయా అనే అంశాలపై అభిప్రాయాలను సేకరించారు.గ్రామీణ ప్రాంతాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు, వారి నైపుణ్యానికి తగిన గుర్తింపు, ఆర్థిక స్వావలంబన సాధించేందుకు జాతీయ సరస్ మేళా ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.మొబైల్ ఏటీఎంల పనితీరు పరిశీలన మేళాకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న సందర్శకులకు నగదు లావాదేవీల విషయంలో ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎం వాహనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సందర్శకులకు నిరంతర సేవలు అందించాలని, నగదు ఉపసంహరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలనిసంబంధిత బ్యాంకు అధికారులకు సూచించారు.సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలిమేళా ప్రాంగణంలో పారిశుద్ధ్యం, తాగునీటి




సరఫరా, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.గ్రామీణ మహిళలు, చేతివృత్తుల కళాకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో జాతీయ సరస్ మేళాను సందర్శించి, అక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మహిళా సంఘాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ పరిశీలనలో ఎన్టీఆర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచార రావు, సెర్ప్ పరిపాలనా విభాగం డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అయోడిన్ లోప నివారణపై అవగాహన



**పర్చూరు, అక్టోబర్ 21, (పెన్ పవర్ ) :**
ప్రపంచఅయోడిన్ లోప నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ పాల్గొని అయోడిన్ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ శరీరానికి అత్యల్ప పరిమాణంలో అవసరమైనప్పటికీ అయోడిన్ ఆరోగ్య పరంగా ఎంతో కీలకమన్నారు. థైరాయిడ్ గ్రంథి సక్రమంగా పనిచేయడానికి అయోడిన్ అవసరమని, థైరాక్సిన్ హార్మోన్ ద్వారా శరీర ఎదుగుదల, జీవక్రియలు, మెదడు పనితీరు నియంత్రించబడతాయని తెలిపారు.

ఆహారంలో అయోడిన్ లోపిస్తే గాయిటర్, పిల్లల్లో మానసిక వికాసం దెబ్బతినడం, చదువులో వెనుకబడటం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. గర్భిణుల్లో అయోడిన్ లోపం కారణంగా గర్భస్రావం, నెలలు నిండకముందే ప్రసవం, శిశువుల్లో శారీరక, మానసిక అభివృద్ధి లోపాలు ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు.అయోడిన్ లోపాన్ని నివారించేందుకు సాధారణ ఉప్పుకు బదులుగా ప్యాకెట్‌పై 'అయోడైజ్డ్ ఉప్పు' అని ముద్రించిన ఉప్పును వినియోగించాలని సూచించారు. ఉప్పును గాలి చొరబడని డబ్బాలో భద్రపరచడంతో పాటు, సాధ్యమైనంత వరకు వంట పూర్తయ్యే దశలో ఉప్పు కలపడం ద్వారా అయోడిన్ నష్టాన్ని తగ్గించవచ్చన్నారు. సముద్రపు చేపలు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా కూడా అయోడిన్ లభిస్తుందని తెలిపారు.అయోడిన్ లోప నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రస్తుతం తీసుకునే చిన్నచిన్న జాగ్రత్తలే భవిష్యత్‌లో ఆరోగ్యకరమైన సమాజానికి పునాదులు వేస్తాయని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే. నాగరాజ, వైద్యశాలకు వచ్చిన రోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యూరు మున్సిపాలిటీలో కూటమి జెండా ఎగరాలి!
## సమష్టి కృషితో ఘనవిజయం సాధించాలిఎమ్మెల్యే బోడే ప్రసాద్

**పెన్ పవర్ -- కృష్ణా జిల్లా, ఉయ్యూరు -- అక్టోబర్ 21**
ఉయ్యూరు: ఉయ్యూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థులకు బి–ఫారాల పంపిణీ కార్యక్రమం ఉయ్యూరులో నిర్వహించారు.

మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను తెలుగుదేశం పార్టీ తరపున 25 మంది, జనసేన పార్టీ తరపున ఏడుగురు అభ్యర్థులకు, అలాగే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థికి ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ బి–ఫారాలు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతులు, యువతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అభ్యర్థులకు సూచించారు.

**ప్రతి ఇంటికీ వెళ్లాలి.. ప్రతి ఓటరును కలవాలి**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులోనూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలవాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామనే నమ్మకాన్ని కల్పించాలని నాయకులు సూచించారు. యువత, మహిళలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు.ప్రతి ఓటు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగలదని, గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఫలితాలు మారిన సందర్భాలను దృష్టిలో ఉంచుకుని ఒక్క ఓటును కూడా నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. ఓటర్లకు అవగాహన కల్పిస్తూ పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

**సంక్షేమం -- అభివృద్ధే అజెండా.. కూటమి విజయమే లక్ష్యం**

కూటమి అభ్యర్థులంతా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేయాలని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ ఉయ్యూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు ఐక్యంగా పనిచేసి సమష్టి కృషి చేస్తే ఉయ్యూరు మున్సిపాలిటీలో కూటమి ఘనవిజయం సాధించడం సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వార్డుల్లోనూ కౌన్సిలర్ స్థానాలను గెలుచుకోవడంతో పాటు మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకునే దిశగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# సదరం సర్టిఫికెట్ల స్లాట్ బుకింగ్ ప్రతి నెలా కల్పించాలి..వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా



**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 21,**
విజయవాడలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ డైరెక్టర్ టి. రవీంద్రను నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కలిసి, రాష్ట్రంలోని అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల స్లాట్ బుకింగ్ ప్రతి నెలా చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా షేక్ కాలేషా మాట్లాడుతూ, రాష్ట్రంలో సదరం సర్టిఫికెట్ల కోసం స్లాట్ బుకింగ్ చేసుకునే విషయంలో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో ప్రతి నెలా మీ సేవ కేంద్రాల ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండేదని, ప్రస్తుతం మూడు నెలలకు ఒకసారి సచివాలయాల్లో స్లాట్ బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉండటంతో అర్హులైన దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.సచివాలయాల్లో స్లాట్ బుకింగ్ చేసేందుకు అవసరమైన సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ఉన్న సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఒక కేటగిరీకి బదులుగా మరో కేటగిరీలో స్లాట్ బుకింగ్ చేయడం వల్ల దివ్యాంగులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.మూడు నెలలకు ఒకసారి మాత్రమే స్లాట్ బుకింగ్ అవకాశం కల్పించడం వల్ల ఒకేసారి ఎక్కువ మంది దివ్యాంగులు ప్రయత్నిస్తున్నారని, దీంతో కొన్ని గంటల్లోనే స్లాట్లు పూర్తవుతున్నాయని తెలిపారు. ఫలితంగా స్లాట్ బుకింగ్ చేసుకోలేని అర్హులైన దివ్యాంగులు మరో మూడు నెలల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, సదరం సర్టిఫికెట్ల కోసం అర్హులైన దివ్యాంగులు ప్రతి నెలా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గతంలో మాదిరిగా మీ సేవ కేంద్రాల ద్వారా కూడా స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలను సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, దివ్యాంగులకు సులభంగా సదరం సర్టిఫికెట్లు పొందే అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ టి. రవీంద్రను షేక్ కాలేషా కోరారు.

# పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిశ





**విజయవాడ : పెన్ పవర్,అక్టోబర్ 21,**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిశ సంబంధిత అధికారులను ఆదేశించారు.నందిగామ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత నందిగామ జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన కలెక్టర్, ఓటర్లు తమ పోలింగ్ బూత్‌లను సులభంగా గుర్తించేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నందిగామ కె.వి.ఆర్. కళాశాలలో సిద్ధం చేస్తున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, స్ట్రాంగ్ రూముల్లోని కిటికీలను చెక్కలతో కాకుండా పూర్తిగా ఇటుకలతో మూసివేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రజలకు, సిబ్బందికి వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన సూచిక బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించాలని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు నియమావళిపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, నందిగామ, చందర్లపాడు ఎంపీడీవోలు, నందిగామ రూరల్ సీఐ, సర్వే శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన పేట సీఐ పి.రమేష్



**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 21 :**
చిలకలూరిపేట : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ పి. రమేష్ పోలీసు అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకై తమ సర్వస్వాన్ని ధారపోసిన అమర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి అంకితభావాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించి అమరుల సేవలను స్మరించుకున్నారు.

# ఎంపీటీసీ అభ్యర్థిగా వేములపల్లి నామినేషన్.



**భట్టిప్రోలు,పెన్ పవర్(అక్టోబర్ 21):**
మండల పరిధిలోని పల్లికోన ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా కూటమి బలపరిచిన వేములపల్లి రఘునాథ్ బాబు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు.మండల ఎన్నికల అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. దేవలక్ష్మికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.పల్లికోన ఎంపీటీసీ స్థానాన్ని భారీ మెజార్టీతో గెలుచుకుంటామని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# ఇళ్ల బయట పార్కింగ్ చేసిన వాహనాలే టార్గెట్
## ఇద్దరు నిందితుల అరెస్ట్.. 6 స్కూటీలు స్వాధీనం



**చీరాల, అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఇళ్ల బయట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న గ్యాంగ్‌ను చీరాల వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఆరు స్కూటీలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఎన్నికల విధుల్లో భాగంగా చీరాల దండుబాటు ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను గమనించిన ఇద్దరు యువకులు వాహనాలను ఆపకుండా వెళ్లేందుకు ప్రయత్నించారు. అనుమానంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా వాహనాల దొంగతనాలకు సంబంధించిన అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.

అద్దంకి, ఇంకొల్లు ప్రాంతాలకు చెందిన నవీన్, జార్జి అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి విచారణలో పాతచీరాల జగనన్న కాలనీలోని ఓ పాడుబడిన గృహంలో దొంగిలించిన వాహనాలను దాచినట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లిన పోలీసులు ఆరు స్కూటీలను గుర్తించి స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చీరాల వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

# 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యం

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో అమిత్ షా 'మాదకద్రవ్యాలపై పోరాటం' సందేశంతో దేశవ్యాప్త బైక్ ర్యాలీ ప్రారంభం**






**న్యూఢిల్లీ, పెన్ పవర్,అక్టోబర్ 21,**
దేశాన్ని 2029 డిసెంబర్ 31 నాటికి మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి విముక్తం చేయడమే లక్ష్యంగా సమష్టిగా పోరాడాలని కేంద్ర హోం,సహకార శాఖల మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.ప్రధానినరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన 'నషా ముక్త్ భారత్' కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు దేశవ్యాప్తంగా పోలీసు బలగాలు అంకితభావంతో పనిచేయాలని కోరారు.పోలీసుఅమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం న్యూఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారకంలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. అనంతరం 'మాదకద్రవ్యాలపై పోరాటం' సందేశంతో నిర్వహిస్తున్న దేశవ్యాప్త మోటార్‌సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.స్వాతంత్ర్యం అనంతరం ప్రపంచంలో భారత్ గౌరవప్రదమైన స్థానానికి చేరుకోవడానికి భద్రతా సిబ్బంది త్యాగాలు, అంకితభావమే పునాదిగా నిలిచాయని అమిత్ షా పేర్కొన్నారు. దేశ అంతర్గత భద్రతకు పోలీసులు తొలి, తుది రక్షణశ్రేణిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్నికలు, పండుగలు, నిరసనలు, సరిహద్దు భద్రత వంటి ప్రతి సందర్భంలోనూ అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాల సేవలను కొనియాడారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో పోలీసు సేవ అత్యంత సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. ప్రజలు కుటుంబాలతో పండుగలు జరుపుకుంటున్న సమయంలోనూ పోలీసులు విధుల్లో ఉండి శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఒక్క ప్రాణనష్టం కూడా లేకుండా పూర్తికావడంలో భద్రతా బలగాలు విశేష కృషి చేశాయని చెప్పారు.

భారత పోలీసు వ్యవస్థకు 2026 అత్యంత ప్రాధాన్యమైన సంవత్సరమని, మార్చి 31 నాటికి దేశం నక్సలిజం నుంచి విముక్తి సాధించిందని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజం కారణంగా 1981 నుంచి 2026 మార్చి వరకు 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, దాదాపు 13,700 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్న ప్రాంతాల పురోగతికి అమరవీరుల త్యాగాలే పునాదని అన్నారు. సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్, ఛత్తీస్‌గఢ్ పోలీసుల ధైర్యసాహసాలను ప్రశంసించారు.దశాబ్దాలుగా అంతర్గత భద్రతకు సవాళ్లుగా నిలిచిన కశ్మీర్, ఈశాన్య ప్రాంతం, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి నెలకొని, అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని చెప్పారు. అయితే దేశం ఎదుట ఇంకా సవాళ్లు ఉన్నాయని, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీయడంతోపాటు ఆర్థిక వ్యవస్థపై భారం మోపుతున్నాయని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే మార్గంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిని ప్రతిఘటిస్తూ పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి స్మరణార్థం ఏటా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ 2018లో ప్రారంభించిన జాతీయ పోలీసు స్మారకం, విధుల్లో ప్రాణాలర్పించిన 36,852 మంది పోలీసుల సేవలకు నివాళులర్పించే పవిత్ర ప్రదేశంగా నిలిచిందని పేర్కొన్నారు.బైక్ ర్యాలీలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థలకు చెందిన సుమారు 90 మంది రైడర్లు పాల్గొంటున్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ గుజరాత్‌లోని ఏక్తా నగర్‌కు చేరుకుని 'ఏక్తా పరేడ్--2026'లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ఎంపీలు కృష్ణప్రసాద్ తెన్నేటి, రాజీవ్ కుమార్, కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబీ డైరెక్టర్ మహేశ్ దీక్షిత్, ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ నామినేషన్ల వేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల గృహ నిర్బంధం – తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ముందస్తు అరెస్టుల పర్వం!



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతోంది. ఈ కీలక సమయంలో వైయస్సార్ జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేశారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మైదుకూరు వెళ్లకుండా పోలీసులు పటిష్టంగా అడ్డుకోగా, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, పులివెందుల వేంపల్లిలో సతీష్ రెడ్డి, నరేన్ రెడ్డిలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అత్యంత ప్రాముఖ్యత కలిగిన నామినేషన్ల ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనేందుకు వెళ్తున్న అధికార ప్రతిపక్ష నేతలను ఇలా అడ్డుకోవడం మరియు నిర్బంధించడం రాష్ట్ర రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## పులివెందులలో పోలీసుల తీరుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం – కూటమి నేతల అండతోనే దాడులంటూ సంచలన ఆరోపణలు!



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లోని పులివెందులలో పోలీసు వ్యవస్థ అత్యంత క్షీణించి, అత్యంత దారుణమైన స్థితికి దిగజారిపోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కూటమి పార్టీల నేతలు, పోలీసుల ప్రత్యక్ష సహకారంతోనే విచ్చలవిడిగా దాడులకు పాల్పడుతున్నారని ఆయన స్పష్టమైన ఆరోపణలు గుప్పించారు. స్థానికంగా జరిగిన చికెన్ షాపులు దగ్ధం చేసిన ఘటనలో సీసీ కెమెరాలలో దుండగుల కదలికలు అత్యంత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, బాధ్యులపై పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులైన పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు ఇస్తోందా లేక అధికారంలో ఉన్న కూటమి నేతలే చెల్లిస్తున్నారా అంటూ ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చిత్తూరు జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత – మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల దాడి కలకలం!



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జెడ్పీ ఛైర్మన్ కార్యాలయం వద్ద పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. పెనుమూరు జెడ్పీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లిన మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు దాడి చేసినట్లు తీవ్రమైన ఆరోపణలు వెలువడ్డాయి. ఈ నామినేషన్ పర్వ సమయంలో కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరసనలు తెలుపుతూ అరాచకానికి పాల్పడినట్లు సమాచారం అందింది. ప్రధాన రాజకీయ నేతను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ అనూహ్య పరిణామం మరియు ఘర్షణ వాతావరణం ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయ వర్గాలలో తీవ్ర కలకలం రేపింది.

## సుప్రీంకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో విజయవాడలో ఎన్నికల సంఘం అత్యవసర మరియు కీలక సమావేశం – పందొమ్మిది మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణపై ముమ్మర కసరత్తు



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లో సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు నేపథ్యంలో విజయవాడ కేంద్రంగా రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన సమావేశాన్ని నిర్వహించింది. ఈ అత్యవసర భేటీలో ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేరా, సెక్రటరీ మల్లికార్జున, పోలీసు మహానిరీక్షకులు రాజకుమారి తదితరులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పందొమ్మిది మున్సిపాల్టీలలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై వీరు సుదీర్ఘంగా మరియు సమగ్రంగా కసరత్తు చేశారు. సుప్రీంకోర్టు జారీ చేసిన తాజా ఆదేశాలకు పూర్తి అనుగుణంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లే దిశగా ఉన్నతాధికారులు విస్తృతంగా చర్చలు జరిపారు.

## వెన్నచర్లలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ : సూర్య ప్రతాప్ గౌడ్





**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
పెద్దకొత్తపల్లి మండల పరిధిలోనీ వెన్నచర్ల గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బండారి పర్వతాలు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహంని రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం బండారి పర్వతాలు దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి, శాలువాతో సన్మానించారు. నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ దంపతులకు,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.పేదల సొంతింటి కల సాకారం కావడం సంతోషకరంప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. విజయదశమి పర్వదినాన నూతన గృహంలోకి అడుగుపెట్టిన బండారి పర్వతాలు కుటుంబానికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణా రావు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రత్యకమైన కృతజ్ఞతలు తెలిపారు . అలాగే కార్యక్రమానికి హాజరైన అతిథులను కుటుంబ సభ్యులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బై రాముడు,మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు రాంప్రసాద్,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు డి. లక్ష్మీకాంతం, ఏ. నర్సింహా, వార్డు సభ్యులు,వంగూరి స్వామి, ఎండీ సుల్తానా ఇంతియాజ్, ఓర్సు నాగమ్మ, చిన్న సుల్తాన్, డి. మంజుల దేవరాజ్, డి. నాగరాజు, వస్త్రాల ఆంజనేయులు, కే. వెంకట్, దేగ బాలపీర్, ఎండీ ఖాజా, వంగ లింగస్వామి గౌడ్, బి. రాముడు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో వైభవంగా ముఖ్యమంత్రి : రేవంత్ రెడ్డి దసరా పండగ వేడుకలు,

-: కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు
-: జెమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు, రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు,
డప్పు చప్పుళ్లు, గజమాలలు, పూల జల్లులు, సంప్రదాయ బతుకమ్మలతో గ్రామస్థుల ఘన స్వాగతం
-: చిన్ననాటి మిత్రులు, గ్రామ పెద్దలు, స్థానికులతో ముఖ్యమంత్రి ఆత్మీయ పలకరింపులు











**నాగర్ కర్నూల్ అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి మంగళవారం తన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా దసరా వేడుకల్లో పాల్గొన్నారు. స్వగ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, ముఖ్యమంత్రి పర్యటన స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది.

హెలికాప్టర్ ద్వారా రాక.. ప్రజాప్రతినిధుల ఘన స్వాగతం

హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం తదితరులు స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి ఓపెన్‌టాప్ జీపులో గ్రామంలోకి బయలుదేరారు. మార్గమధ్యంలో గ్రామస్థులు, మహిళలు, అభిమానులు సంప్రదాయ పద్ధతుల్లో స్వాగతం పలుకుతూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

డప్పు చప్పుళ్లు, పూల జల్లులతో స్వాగతం

ముఖ్యమంత్రి గ్రామంలోకి ప్రవేశించగానే గ్రామస్థులు డప్పు చప్పుళ్లు, గజమాలలు, పూల జల్లులతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు సంప్రదాయ బతుకమ్మలతో వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. గ్రామీణ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించేలా స్వాగత కార్యక్రమాలు నిర్వహించారు.

ఓపెన్‌టాప్ జీపులో ప్రయాణిస్తూ ముఖ్యమంత్రి గ్రామ ప్రజలకు, చిన్ననాటి మిత్రులకు, అభిమానులకు అభివాదం చేశారు. గ్రామ పెద్దలు, స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడి వారి పలకరింపులకు స్పందించారు. పండుగ వేళ తమ మధ్యకు వచ్చిన ముఖ్యమంత్రిని చూసి గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలుగ్రామానికి చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి వేద పండితులు పూర్ణకుంభంతో, మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. రాష్ట్ర ప్రజలందరికీసుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ముఖ్యమంత్రి స్వామివారిని ప్రార్థించారు.కొట్ట మైసమ్మ ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలునాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కొట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**జెమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు**

విజయదశమి వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి జెమ్మి చెట్టుకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. దసరా పండుగలో విశిష్ట ప్రాధాన్యం కలిగిన జెమ్మి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి,సౌభాగ్యాలువెల్లివిరియాలనిఅభిలషించారు.

గ్రామస్థులు, చిన్ననాటి మిత్రులతో ఆత్మీయ పలకరింపులు

దసరా వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి తన చిన్ననాటి మిత్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వగ్రామంతో తనకున్న అనుబంధాన్ని చాటుతూ గ్రామస్థులతో స్నేహపూర్వకంగా గడిపారు.

కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామంలో విజయదశమి వేడుకల్లో పాల్గొనడం, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం, జెమ్మి పూజలో భాగస్వామి కావడం, గ్రామస్థులతో ఆత్మీయంగా మెలగడం ముఖ్యమంత్రి పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.సంప్రదాయాలకు ప్రతీకగా విజయదశమి వేడుకలుతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో విజయదశమి పండుగకు విశిష్ట స్థానం ఉంది. కుటుంబ అనుబంధాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకలు సంప్రదాయబద్ధంగా కొనసాగాయి.

ముఖ్యమంత్రిపర్యటనసందర్భంగాప్రజాప్రతినిధుల ం, జిల్లా అధికారులు, గ్రామస్థులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వగ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగను జరుపుకున్న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయం, సంతోషం, శాంతి, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పేద ప్రజలను ఆదుకునేందుకు నిరంతరం సేవలు సంచార దంత వైద్య వాహనం ప్రారంభంచిన ఎమ్మెల్యే : కూచుకుల రాజేష్ రెడ్డి






**నాగర్ కర్నూల్ అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
( జిలకర బాలస్వామి జిల్లా ఇన్చార్జి )
పేద ప్రజలను ఆదుకోవడం కోసమే నిరంతరం సేవలందించడంతోపాటు పేద వర్గాలను ఆదుకునేందుకు నియోజకవర్గంలో విద్యా వైద్య రంగాల అభివృద్ధి కోసం కూచుకుల ఫౌండేషన్ ద్వారా ముమ్మా రంగా సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం విజయదశమి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో కలిసి డాక్టర్ కూచుకుల్ల సరితా రెడ్డి వాహనాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దంత వైద్యం అందుబాటులోకి తేవడం కోసం కూచుకుల ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సంచార దంత వైద్య వాహనంను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సరిత రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతా ప్రజలకు దంత వైద్యం ప్రజలకు అందుబాటులో కి తేవాలన్న లక్ష్యంతో దంత వైద్య వాహనాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో సంచరించి ప్రజలకు ఉచితంగా దంత వైద్యం అందించేందుకు వివాహనంలో దంత వైద్యుడు తో పాటు సిబ్బంది దంత వైద్యానికి అవసరమైన పరికరాలు ఇతర సౌకర్యాలు అందులో అందుబాటులో ఉంటాయని అన్నారు.

**ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు**

ఇప్పటికే ఫౌండేషన్ ఆధ్వర్యంలోవివిధ పాఠశాలలకు ఫర్నిచర్ సైన్స్ బోర్డులు పంపించేయడంతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే నోట్ బుక్స్ పుస్తకాలు తదితర వాటినీ అందించడం జరిగిందని పేద విద్యార్థులు ఉన్నంత విద్యను చదువుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ముమ్మారంగా చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫౌండేషన్ ద్వారా విద్య వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నిజాముద్దీన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జక్కరాజు కుమార్ రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల ఇరవై ఐదు వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దు – సుప్రీంకోర్టు సంచలన మరియు కీలక ఆదేశాలు!



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రంలో ఎన్నికలు అత్యంత పారదర్శకంగా జరగాలని, పోటీ చేసే ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం సక్రమంగా కల్పించాలని స్పష్టం చేసింది. పెద్ద ఎత్తున హింస జరిగినట్లు ఫిర్యాదులు అందిన పందొమ్మిది మున్సిపాలిటీలలో నామినేషన్ల గడువు తేదీలను పొడిగించాలని, అంతేకాకుండా అభ్యర్థులందరికీ తగిన భద్రత కల్పించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ నెల ఇరవై ఐదు వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రకటించవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే నామినేషన్లు వేయని చోట అదనంగా నలభై ఎనిమిది గంటల సమయం పెంచాలని, డీజీపీ తదితరులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

## నరసరావుపేటలో తీవ్ర ఉద్రిక్తత - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థి భర్తపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మూకుమ్మడి దాడి మరియు తీవ్ర గాయాలు!



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లోని నరసరావుపేట ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ అత్యంత ఉద్రిక్త వాతావరణంలో కొనసాగుతున్న సమయంలో తీవ్రమైన ఘర్షణ చోటుచేసుకుంది. పిడుగురాళ్ల జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థి భారతి మరియు ఆమె భర్త అయిన పెద్ద లక్ష్మిరెడ్డిని లక్ష్యంగా చేసుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భౌతిక దాడికి పాల్పడినట్లు సమాచారం వెలువడింది.
ఈ అకారణ దాడిలో తీవ్రంగా గాయపడిన పెద్ద లక్ష్మిరెడ్డికి ఒంటిపై పలుచోట్ల బలమైన గాయాలు కావడంతో, కుటుంబ సభ్యులు మరియు పార్టీ శ్రేణులు ఆయనను వెంటనే మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## చంపుతామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతను బెదిరించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అనుచరులు – గుంతకల్లులో తీవ్ర కలకలం రేపుతున్న ఆడియో వైరల్!

**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లోని గుంతకల్లులో జరుగుతున్న జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ మరియు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నేతల బెదిరింపులు తీవ్ర కలకలం రేపుతున్నాయి. పామిడి మండలం కొత్తపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి రమేష్ ను నామినేషన్ వేయవద్దని, ఒకవేళ వేస్తే కాళ్లు విరగొడతామంటూ గుంతకల్లు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గుమ్మన?? జయరాం వర్గీయులు ఫోన్ ద్వారా హెచ్చరించినట్లు సమాచారం వెలువడింది.
ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నేత చేసినట్లు చెబుతున్న సదరు హెచ్చరికల ఆడియో క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా




వైరల్ అవుతోంది.

## కడప జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత – వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి నామినేషన్ పత్రాలను చించివేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు!



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో సోమిరెడ్డిపల్లె–2 ఎంపీటీసీ స్థానానికి సంబంధించి తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఆర్టీఐ జనరల్ సెక్రటరీ భూమిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి భూమిరెడ్డి భారతి తన నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తుండగా, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆమెను మార్గమధ్యంలో అడ్డుకున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమె వెంట ఉన్న నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కుని చించివేసినట్లు సమాచారం వెలువడింది.

## పులివెందులలో తీవ్ర ఉద్రిక్తత – వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బైకును దగ్ధం చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు!

**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
ఆంధ్రప్రదేశ్ లోని పులివెందుల పార్లపల్లి రోడ్డులో ఉదయం పూట తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీరాములు ఇంటి వద్ద నిలిపి ఉంచిన బైకును తెలుగుదేశం పార్టీ శ్రేణులు కావాలనే నిప్పు పెట్టినట్లు తీవ్రమైన ఆరోపణలు వెలువడ్డాయి. ఈ దుర్ఘటనలో బైక్ పూర్తిగా దగ్ధమైపోయింది. ఈ దారుణానికి పాల్పడిన వారు వెంటనే అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం అందింది. స్థానిక రాజకీయాలలో చోటుచేసుకున్న ఈ అరాచక ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నారు.



## తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నూతన అధ్యాయం – వచ్చే వారం కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల ఆధ్వర్యంలో రెండు అత్యంత కీలక సమావేశాలు!



**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ మరియు జల వనరుల వినియోగానికి సంబంధించి అత్యంత ప్రాముఖ్యత కలిగిన రెండు కీలక సమావేశాలు వచ్చే వారం జరగనున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల ఇరవై ఆరవ తేదీనం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం జరగనుండగా, అదేవిధంగా ఈ నెల ముప్పవ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు మరియు నిపుణులైన ఇంజనీర్లు ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. ప్రధానంగా కృష్ణా జలాలలో వాటాలు, వివిధ ప్రాజెక్టుల అనుమతులపై ఇరు రాష్ట్రాలు పరస్పరం చేసుకున్న ఫిర్యాదులు, నీటి వినియోగం అలాగే విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై ఈ భేటీలలో విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది.

## ఎన్నికల కోలాహలం – ప్రజాస్వామ్యం ఖూనీ: మున్సిపల్, జెడ్పీటీసి, ఎంపీటీసి, పంచాయతీ ఎన్నికల వేళ పార్టీల దాడులు – జర్నలిస్టులకు లేని స్వేచ్ఛ, ఆకాశాన్నంటుతున్న ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫోన్ల ధరలపై ప్రజల ఆగ్రహం!

**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
రాష్ట్రంలో జెడ్పీటీసి, ఎంపీటీసి, మున్సిపల్ ఎన్నికల వేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు పరస్పరం దాడులు చేసుకుంటూ రాజకీయంగా కొట్లాడుకుంటున్న తీరుపై ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలగోసనుపట్టించుకునేనాథుడే కరువయ్యాడని విమర్శిస్తున్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ విపక్ష శ్రేణులపై, సామాన్య ప్రజలపై దాడులు చేయడమే నిత్య కృత్యంగా మార్చుకున్నారని ప్రజలు మండిపడుతున్నారు.
ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించడానికి వెళ్తున్న జర్నలిస్టులకు, రిపోర్టర్లకు కనీసం స్వేచ్ఛ, స్వతంత్రాలు లేకుండా చేస్తున్నారని, "మాకు అధికార పార్టీ అండదండలు ఉన్నాయి" అంటూ బెదిరింపులకు పాల్పడుతూ రిపోర్టర్లపై దాడులు చేస్తుంటే పాలకులకు కన్ను కనిపించడం లేదా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, గ్రౌండ్ లెవల్‌లో




సామాన్య ప్రజలపై పన్నుల భారం విపరీతంగా పెరిగిపోయిందని వాపోతున్నారు.
గతంలో రూ. 16,000 లేదా రూ. 17,000 ఉన్న స్మార్ట్ ఫోన్ ధర ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల విధానం వల్ల నేడు ఏకంగా రూ. 30,000 నుంచి రూ. 35,000 వరకు పెరిగిపోయిందని, సామాన్య మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు ఒక ఫోన్ కొనాలన్నా సగం ధర పెరిగిపోయి భారంగా మారిందని ఎద్దేవా చేస్తున్నారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెద్ద ఎత్తున హింస జరిగినట్లు ఫిర్యాదులు అందిన మున్సిపాలిటీలలో నామినేషన్ల గడువు తేదీలను పొడిగించాలని, ఈ నెల 25 వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.పల్నాడుతో సహా రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా కార్యకర్తలు మీ పార్టీల జెండాలు మోయాలని, కానీ నాయకులు మాత్రం స్వార్థ రాజకీయాలకోసం తగాదాలు పెట్టుకుంటున్నారు. నాయకులు ఇక్కడ కొట్లాడుకుని రేపు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లిపోతారని, సొంత ఇళ్లను వదిలి ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజల సమస్యలను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.
ఇప్పటికైనాప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రభుత్వం విడుదల చేసే నిధులను, కార్పొరేటర్లు మరియు నాయకులు పంచుకుంటూ తినడమే తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, ఉచిత ఇసుకఇస్తామన్న హామీ ఏమైందని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలుబుద్ధి తెచ్చుకుని పద్ధతిగా నడుచుకోకపోతే, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని, డిపాజిట్లు కూడా దక్కవని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

## ఎన్నికల కోలాహలం - ప్రజల గోస: మున్సిపల్, జెడ్పీటీసి, ఎంపీటీసి, పంచాయతీ ఎన్నికల వేళ పార్టీలు కొట్టుకుంటున్నాయి కానీ ప్రజలకు ఒరిగింది ఏమైనా ఉందా? - డిఏపి, 20-20 ఎరువుల భారంతో, కరువుతో అల్లాడుతున్న రైతులు, ప్రజల ఆగ్రహం!

**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
రాష్ట్రంలో జెడ్పీటీసి, ఎంపీటీసి ఎన్నికల వేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు పరస్పరం దాడులు చేసుకుంటూ రాజకీయంగా కొట్లాడుకుంటున్న తీరుపై ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత కరువు పరిస్థితులతో రైతులు తీవ్రంగా అల్లాడిపోతున్నారని, ఐదు ఎకరాలు ఉన్నవారికి, బోర్ల కింద సాగు చేసుకునే వారికి ప్రభుత్వాల నుంచి ఎలాంటి సాయం అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిఏపి మరియు 20–20 వంటి ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సచివాలయంలో బుక్ చేసుకున్నా కేవలం ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఈ ఎరువుల బస్తాల ధరలు ఆకాశాన్నంటడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోతున్నారు.
సకాలంలో ఎరువులు అందక, కరువుతో రైతులు గోసపడుతుంటే ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం అధికారం కోసం పార్టీలు కొట్లాడుకోవడం




సిగ్గుచేటని ప్రజలు మండిపడుతున్నారు.
మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెద్ద ఎత్తున హింస జరిగినట్లు ఫిర్యాదులు అందిన 19 మున్సిపాలిటీలలో నామినేషన్ల గడువు తేదీలను పొడిగించాలని, ఈ నెల 25 వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.
పల్నాడుతో సహా రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా కార్యకర్తలు మీ పార్టీల జెండాలు మోయాలని, కానీ నాయకులు మాత్రం స్వార్థ రాజకీయాల కోసం తగాదాలు పెట్టుకుంటున్నారు. నాయకులు ఇక్కడ కొట్లాడుకుని రేపు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లిపోతారని, సొంత ఇళ్లను వదిలి ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజల సమస్యలను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.
ఇప్పటికైనా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రభుత్వం విడుదల చేసే నిధులను, కార్పొరేటర్లు మరియు నాయకులు పంచుకుంటూ తినడమే తప్ప ప్రజలకు గానీ, రైట్లకు గానీ చేసిందేమి లేదని ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, ఉచిత ఇసుక ఇస్తామన్న హామై ఏమైందని నిలదీస్తున్నారు.ఇప్పటికైనాపద్ధతిగానడుచుకోకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని, డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన.. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం




**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామానికి చెందిన వడ్డేమాన్ భరత్ కుమార్ (25)మీ యాడ్స్ మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతి చెందిన భారత్ కుటుంబ సభ్యులను బుధవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం. ఆ కుటుంబానికి ఎడ్మ కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇవ్వడం కూడా జరిగింది.ఎడ్మ సత్యం తో పాటు గ్రామ నాయకులు పెరుమాండ్ల రవి.పవన్,మహేష్ మల్లేష్ శివ,సిపిఐ పరశు రాములు,బాలు,లింగసానిపల్లి గ్రామ నాయకులు అజయ్,శీను,శివ, చెన్ను,కల్వకుర్తి బిఆర్ఎస్ నాయకులునాగేష్‌గౌడ్,కరోనాఖాదర్,మొక్రం



,ఖాదర్,యాదయ్య,జితేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించినారు.

## స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

## శాంతిభద్రతల పరిరక్షణలో గోకవరం పోలీసుల అప్రమత్తత.. ప్రజల నుంచి ప్రశంసలు






**అక్టోబర్ 21, (పెన్ పవర్) :**
స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో గోకవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పిస్తున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.
గోకవరం ఎస్సై పవన్ కుమార్, మహిళా ఎస్సై నాగమణి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బందికి తగిన సూచనలు అందిస్తున్నారు. నామినేషన్ల కేంద్రం పరిసరాల్లో అనవసర రద్దీ లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు సంయమనంపాటించేలా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.విధినిర్వహణలో బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపడుతున్నగోకవరంపోలీసులసేవలుఅభినంద నీయమనిపలువురు ప్రశంసిస్తున్నారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకుపోలీసులుఅందిస్తున్నసేవలుప్రశంసనీ యమనిస్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# 'తిరుపతి' మేయర్ పీఠం అంత ఈజీకాదా ..!




**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారు కొలువైన తిరుపతి కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలు హాట్ హాట్‌గా సాగనున్నాయా? ఓటు బ్యాంకు వ్యవహారం ఇక్కడ కీలకంగా మారనుందా? అంటే.. తాజాగా మారుతున్న పరిణామాలను గమనిస్తే.. ఔననే సమాధా నమే వినిపిస్తోంది. దీనికి కారణం.. సీమ ప్రాంతంలోని కార్పొరేషన్లలో ఎక్కడా లేని విధంగా తిరుపతి కార్పొరేషన్‌లో నే పోటీ తీవ్రంగా ఉంది. మొత్తం 12 మంది మేయర్ పీఠం కోసం పోటీలో ఉన్నారు. వీరిలోనూ ప్రధానంగా వైసీపీ అభ్యర్థి నామినేషన్ సక్సెస్ అయింది.దీంతో కూటమి పార్టీల తరఫున పోటీలో ఉన్న అభ్యర్థి గెలుపు ఇప్పుడు నల్లేరుపై నడక అయితే కాదన్న అభిప్రా యం వ్యక్తమవుతోంది. వాస్తవానికి ఇతర ప్రాంతాల్లో చాలా వరకు వైసీపీ అభ్యర్థుల నామినేషన్లను అధికారులు పలు కారణాలతో తిరస్కరించారు. కానీ, తిరుపతి విషయానికి వస్తే.. వాసుదేవ్ యాదవ్ నామినేషన్ ను అనుమతించారు. చిన్నపాటి వివాదాలు తలెత్తినా.. అధికారులు సర్దుకుపోయారు. ఇక, ఈ సీటును కూటమి పార్టీల్లో టీడీపీకి కేటాయిం చారు. ఈ పార్టీ తరఫున మన్నెం శ్రీనివాస ప్రసాద్ బరిలోకి దిగారు. ఈయన కాకుండా.. కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థి సహా.. స్వతంత్ర అభ్యర్తులు.. మొత్తంగా 12 మంది మేయర్ కోసం పోటీపడుతున్నారు. ఇక, నామినేషన్లు అన్నీ అధికారుల ఆమోదం పొందిన నేపథ్యంలో ఉపసంహరణ వ్యవ హారం పెద్దగా కలిసి వచ్చేలా కనిపించడం లేదు. దీంతో కీలకమైన స్థానంలో పోటీ ఖాయమని తెలుస్తోంది. కూటమి పార్టీల ఐక్యతతో పాటు తిరుపతి ఎంపీ, వైసీపీ నాయకుడు గురుమూర్తి సహా భూమన కరుణాకర్ రెడ్డి వంటి సీనియ ర్లకు కూడా ఈ ఎన్నిక బిగ్ టెస్టుగానే మారనుంది.

**స్థానికంపై పట్టు..**

భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబానికి తిరుపతి స్థానిక ఎన్నికల వ్యవహారంపై మంచి పట్టుంది. గతంలో విజయం దక్కించుకున్న అనుభవంతోపాటు.. సానుభూతి కూడా ఉన్న నేపథ్యంలో ఆయన ప్రచారం.. వైసీపీ అభ్యర్థికి కలిసి రానుందన్న అంచనాలు ఉన్నాయి. ఇక, కూటమిలో సఖ్యత ఇక్కడ కీలకంగా మారనుంది. అదేసమయంలో తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో ఇటీవల తలెత్తిన కొన్ని వివాదాలు కూడా ఇక్కడ ఎన్నికల్లో ప్రచార అస్త్రాలుగా మారనున్నాయి. దీనికితోడు.. ఇండిపెండెంటు అభ్యర్థులు ఏమేరకు ఓటు బ్యాంకును ప్రభావితం చేస్తారన్న విషయంపై కూడా ఎన్నికల్లో విజయం ఆధారపడి ఉంటుందన్న చర్చ సాగుతోంది. ఏదేమైనా తిరుపతి స్థానం ఇప్పుడు వైసీపీ, టీడీపీలకు ప్రతిష్టాత్మకంగా మారిందనే చెప్పాలి.

# జగన్ వేసిన ట్రాప్ లో చంద్రబాబు చిక్కుకున్నారా

**పులివెందుల,అక్టోబరు 21 పెన్ పవర్:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే టీడీపీ, వైసీపీలు రెండూ ఒకే బాట పయనిస్తున్నాయి. అరాచకాలలో ఒకరిని మించి మరొకరు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో వైఎస్ జగన్ పాలనపై విమర్శలు చేసే చంద్రబాబు నేడు జరుగుతున్న పరిస్థితులను అవతలి వారిపైకి నెట్టడం సమర్థనీయం కాదు. ఎన్నికలంటే శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదు. ఇప్పుడు జరుగుతున్న, జరిగిన పరిణామాలకు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా చేష్టలుడిగి చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఇంత ఉదాసీన వైఖరి కారణంగా ఆంధ్రప్రదేశ్ లో ఇక ఏ ప్రభుత్వం వచ్చినా ఇవే పరిస్థితులు తలెత్తక మానవన్న కామెంట్స్ రాజకీయ విశ్లేషకులు కూడా చేస్తున్నారు.రాజకీయాలు చూడండి. అయితే ఇప్పుడు ఏపీలో మాత్రం అధికార పార్టీది, విపక్ష పార్టీది ఒకే దారి అన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు వైసీపీ బాధిత పార్టీగా కనిపించవచ్చు. కానీ అదే తమ పాలనలో జగన్ ప్రభుత్వం అవలంబించిన చర్యలేవిటి? అని చంద్రబాబు ప్రశ్న కూడా అందరూ ఆలోచించాల్సిన విషయమే. అలాగే ఇదే విమర్శ రేపు చంద్రబాబు కూడా ఎదుర్కొనే పరిస్థితులు రావచ్చు. నాడు కుప్పం నియోజకవర్గంలో జగన్ చేసిన పని, నేడు పులివెందులలో టీడీపీ చేసింది. ఇందులో తప్పు వెతుక్కోవడానికి ఇద్దరిలోనూ వెతికినా కనిపించవు. కానీ జనం మాత్రం వీటిని గమనిస్తూనే ఉంటారన్న విషయాన్ని మాత్రం వైసీపీ, టీడీపీలు మర్చి పోకూడదు. ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగించాలంటే రెండు పార్టీల అధినేతలు ఎవరికి వారే ఆత్మవిమర్శలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ, వైసీపీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికారంలో ఉన్న కూటమి పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలుపు సాధించుకోవాలని సహజంగానే భావిస్తుంది. అదే సమయంలో వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత బలోపేతం అయితే రానున్న సాధారణ ఎన్నికలకు పుంజుకుంటామని భావన కారణంగానే ఈ రకమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నది కాదనలేని వాస్తవం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. అందులో తప్పులేదు. కానీ హింసా రాజకీయాలకు స్వస్తి పలకాలి. అనుభవమున్నచంద్రబాబు కు ఇది ఎంత మాత్రం అభిలషణీయం కాదు. ఒకరకంగా జగన్ వేసిన ట్రాప్ లో చంద్రబాబు చిక్కుకున్నారా? అన్న అనుమానం కూడా చాలా మంది సీనియర్ నేతల్లో వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ నామినేషన్ల సందర్భంగానే చూశాం. ఇక జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో ఇంకెంత రగడ చూడాలో.. .దేవుడా



ఏపీకి నీవే దిక్కు. అని అనుకోవడం తప్ప చేసేదేమీ లేదు

**వ్యూహాలు ప్రతివ్యూహాలతో**

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాచికలు పారినట్లు కనపడుతుందివైఎస్ మోహన్ రెడ్డి వ్యూహాలు ప్రతివ్యూహాలతో సర్వసన్నద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన వేస్తున్న అడుగులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉంది. దీంతో తాడిపత్రి మున్సిపాలిటీ తప్పించి అన్నింటా వైసీపీ విజయం సాధించింది. అయితే ఇప్పుడు టీడీపీ పాలనపై వ్యతిరేకత తెచ్చేందుకు, తమ పార్టీపై సానుభూతి కురిసేందుకు జగన్ వేసిన వ్యూహం సక్సెస్ అయినట్లే కనపడుతుంది. ప్రతి చోట ఖచ్చితంగా నామినేషన్లు వేయాలని, ఏకగ్రీవం జరిగితే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇవ్వనని జగన్ నాడు చేసిన హెచ్చరికలను వేరే విధంగా చూసిన వారికి ఇప్పుడు అసలు విషయం అర్థమవుతుంది. జగన్ తన ఎత్తుగడలో భాగంగనే నామినేషన్లు వేయించి అభ్యర్థులను బరిలోకి దిగితే శాంతిభద్రతలు అదుపు తప్పి టీడీపీ పాలనపై వ్యతిరేకత ఏర్పడుతుందని అంచనా నిజమవుతుంది. గత రెండు రోజులుగా జరుగుతున్న నామినేషన్ల పర్వం చూస్తేనే ఇది ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది.మ్యాప్‌లు చూడండి ప్రతి సీటులోనూ పోటీకి... గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా, ఈసారి ప్రతి స్థానంలోనూ వైసీపీ అభ్యర్థిని పోటీకి నిలపాలని జగన్ పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా అధికార కూటమికి ఏకగ్రీవాలు చేసుకునే అవకాశం ఇవ్వకూడదని, ఒకవేళ ఏదైనా నియోజకవర్గంలో ఏకగ్రీవమైతే దానికి స్థానిక నాయకత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు పూర్తయి ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలో అధికారికంగా ప్రకటించినప్పటికీ... వైఎస్ జగన్ మాత్రం ఒక అడుగు ముందే వేసి మొదటి విడతగా 27 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను కూడా విడుదల చేశారు. గ్రౌండ్ రిపోర్టుల ఆధారంగా ప్రజాదరణ కలిగిన బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తూ కొత్త ఎత్తుగడలతో ముందుకు వెళు న్నారు.ఎన్నికల సమాచారం చూడండి.. ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం లేదా పోలీస్ వ్యవస్థల నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లను, అక్రమాలను తట్టుకునేందుకు వీలుగా నియోజకవర్గాల వారీగా ప్రత్యేక లీగల్ సెల్స్, మీడియా సెల్స్‌ను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా అధికార దుర్వినియోగ ఘటనలు జరిగితే వాటిని రికార్డ్ చేయడానికి 'డిజిటల్ డైరీ' విధానాన్ని తీసుకువచ్చారు.ఈ స్థానిక ఎన్నికలను కేవలం ఒక పోటీలా కాకుండా, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత పార్టీని గ్రామ స్థాయి నుండి తిరిగి బలోపేతం చేసుకునే ఒక ప్రక్రియగా జగన్ భావిస్తున్నారు. అందుకోసం రీజనల్ కో-ఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ఆగడాలు చూసి క్యాడర్ లోనూ కసి పెరుగుతుందని, అది తమకు వచ్చే సాధారణ ఎన్నికల్లో అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేశారు. అనుకున్నట్లుగానే క్యాడర్ ఏకతాటిపైకి రావడంతో జగన్ పాచిక పారినట్లయింది. అధికార కూటమి సీట్ల సర్దుబాటు పూర్తి చేసుకుని పటిష్టంగా ఉన్న నేపథ్యంలో, జగన్ ముందస్తు వ్యూహాలు మరియు ఒంటరి పోరాటం క్షేత్రస్థాయిలో ఎంతవరకు ఓటర్లను ఆకర్షిస్తాయనే దానిపైనే ఆయన "పాచిక" సక్సెస్ ఆధారపడి ఉంటుంది. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటే అది తమకు కలసి వస్తుందని అంచనా వేస్తున్నారు జగన్.

# డీలిమిటేషన్ బిల్లుకు మద్దతిస్తారా? బీజేపీని వ్యతిరేకిస్తారా?

**విజయవాడ ,అక్టోబరు 21 పెన్ పవర్:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు మద్దతివ్వడంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారు. అలాగే కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులకు బహిరంగ మద్దతు తెలపడం జాతీయ రాజకీయాల్లో సరికొత్త రగడను రాజేసింది. గతంలో పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వానికి బేషరతుగా మద్దతు ఇచ్చి తప్పు చేశానని, చట్ట సవరణల విషయంలో పరోక్షంగా పశ్చాత్తాపపడిన జగన్, ఇప్పుడు నిజంగానే ఆచరణాత్మక వ్యతిరేకతను ప్రదర్శిస్తారా అనే చర్చ తీవ్రమవుతోంది. ఈ నెల చివర్లో లేదా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మోదీ ప్రభుత్వం అత్యంత కీలకమైన డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురాబోతోందనే ప్రచారంతో జగన్ తీసుకోబోయే స్టాండ్ ఆయన రాజకీయ భవిష్యత్తుకు కొలమానంగా మారనుంది.వైఎస్సార్‌సీపీకి ప్రస్తుతం లోక్‌సభ మ, రాజ్యసభల్లో ఉన్న సభ్యుల సంఖ్య స్వల్పమే అయినప్పటికీ, రాజ్యసభలో సంకీర్ణ సమీకరణాలు , విపక్షాల ఐక్యతను చాటడంలో ఆ కొద్దిమంది ఎంపీల ఓట్లు కూడా అత్యంత కీలకం కానున్నాయి. గత ఐదేళ్ల పాటు నల్లచట్టాలు, కీలకమైన బిల్లులు, డిప్యూటీ స్పీకర్ ఎన్నికల వరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ వ్యూహాత్మక మద్దతు ఇస్తూ వచ్చింది. అయితే, ఏపీలో 2024 ఎన్నికల ఓటమి తర్వాత, టీడీపీ-జనసేనలతో బీజేపీ జట్టుకట్టడంతో జగన్ ఒంటరి అయ్యారు. ఇప్పుడు కేంద్రానికి మద్దతిచ్చి తప్పు చేశానా? అనే ఆలోచనలో ఉన్న జగన్, రాబోయే డీలిమిటేషన్ చట్టసభల బిల్లు విషయంలో ధైర్యంగా వ్యతిరేక ఓటు వేయగలరా అన్నదే అసలైన ప్రశ్నగా మారింది.ఈ విమర్శలు, సవాళ్ల మధ్య వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ మాత్రం డీలిమిటేషన్ , మహిళా బిల్లులకు సూత్రప్రాయంగా మద్దతు ఇస్తామని

ఇప్పటికే కొన్ని వేదికలపై సూచనలు ఇచ్చింది. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనలు దేశాభివృద్ధికి, దశాబ్దాల కల నెరవేర్చడానికి అవసరమైన ప్రాథమిక సంస్కరణలు అనే వ్యాఖ్యలతో వైఎస్సార్‌సీపీ ఎంపీలు సమర్థించుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. రాజకీయంగా బీజేపీకి వ్యతిరేకమని చెప్తూనే, ఇటువంటి ప్రజామోదయోగ్యమైన బిల్లులను రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాల కోసం మద్దతిస్తున్నాం అని జగన్ ప్రకటిస్తే, అది మళ్లీ ఆయన్ను పాత పరోక్ష మద్దతు వైఖరిలోనే నిలబెడుతుంది. ఇక్కడే జగన్ మోహన్ రెడ్డి విశ్వసనీయతపై ప్రత్యర్థుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ఢిల్లీ వీధుల్లో బీజేపీకి వ్యతిరేకంగా నిరసన తెలిపే ప్రొటెస్ట్ గ్రూపులకు, ఈసీ వ్యతిరేక ఉద్యమాలకు ట్విట్టర్ వేదికగా బాహాట మద్దతు ఇవ్వడం, మరోవైపు పార్లమెంట్ భవనంలోకి వచ్చేసరికి అదే బీజేపీ తీసుకొచ్చే రాజ్యాంగ సవరణ బిల్లులకు అనుకూలంగా ఓటు వేయడం ద్విముఖ వైఖరిని ఎండగడుతోంది. గతంలో తప్పు చేశానని జనం ముందు చెప్పడం, తీరా నిర్ణయాత్మక ఘట్టం వచ్చేసరికి మళ్లీ అదే తప్పును పునరావృతం చేయడం జగన్ రాజకీయ అనిశ్చితికి నిదర్శనం అని ప్రతిపక్షాలు ఎద్దేవా చేసే అవకాశం ఉంది. మరో కోణంలో చూస్తే, జగన్ ముందు రెండు స్పష్టమైన మార్గాలు

మాత్రమే మిగిలాయి. మొదటిది.. తాము విధానపరంగా బీజేపీతో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నామని నిరూపించుకోవడానికి ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి కీలక బిల్లును సూటిగా వ్యతిరేకించడం, తద్వారా జాతీయ స్థాయిలో ఇండియా కూటమి లేదా ఇతర తటస్థ విపక్షాల సరసన నిలవడం. రెండోది.. జాతీయ అంశాలు వేరు, ప్రాంతీయ రాజకీయాలు వేరు అని చెప్తూ, భవిష్యత్తులో కేసుల ఒత్తిడి , కేంద్ర యంత్రాంగం నుంచి ఉపశమనం కోసం బిల్లులకు మద్దతు నిరంతరం కొనసాగించడం. కానీ, రెండో మార్గాన్ని ఎంచుకుంటే మాత్రం మళ్లీ తప్పు చేశానని భవిష్యత్తులో చింతించాల్సి వస్తుందనే విమర్శలను ఆయన తప్పించుకోలేరు. బిల్లులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నైతిక రాజకీయాలకు, సిద్ధాంతపరమైన స్టాండ్‌కు అసలైన అగ్నిపరీక్షగా మారనున్నాయి. మాటల్లో బీజేపీ వైఖరిని, ఎన్నికల వ్యవస్థను తప్పుబడుతున్న జగన్, చేతల్లో పార్లమెంట్ వేదికగా ఓటింగ్ సమయానికి ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఈ నిర్ణయమే రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ జాతీయ స్థాయి రాజకీయ భవిష్యత్తును, మిత్రులెవరో శత్రువులెవరో తేల్చే కీలక ఘట్టం కానుంది.

# 40 ఏళ్ల అనుభవానికి అవమానం.. మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి కన్నీటి పర్యంతం, టీడీపీకి గుడ్ బై



**హైదరాబాద్ పెన్ పవర్:** మున్సిపల్ ఎన్నికలు శ్రీకాకుళం టీడీపీలో ముసలం పుట్టించాయి. సిక్కోలు కార్పొరేషన్ సీటు ఇస్తామని ఆశ చూపి, ఇప్పుడు జనసేనకు కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మనస్తాపానికి గురయ్యారు. పార్టీలో తమ కుటుంబానికి అన్యాయం జరుగుతోందని, 40 ఏళ్లుగా పార్టీనే నమ్ముకున్నందుకు అడుగడుగునా అమానిస్తున్నారని ఆరోపిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లక్ష్మీదేవి ప్రకటించారు. ఆమె భర్త మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ 1983 నుంచి 2004 వరకు శ్రీకాకుళం ఎమ్మెల్యేగా పనిచేశారు. లక్ష్మీదేవి 2014 నుంచి 2019వరకు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. అయితే 2024 ఎన్నికల్లో గుండ కుటుంబాన్ని తప్పించి, మేయర్ సీటు ఇస్తామని పార్టీ అధిష్టానం ప్రతిపాదించినట్లుగా చెబుతున్నారు. అయితే ఇప్పుడు సర్దుబాట్లలో భాగంగా జనసేనకు కేటాయించడాన్ని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు.

**40 ఏళ్ల బంధం.. కన్నీటి పర్యంతం**

టీడీపీకి రాజీనామా చేయాల్సిన పరిస్థితులను వివరిస్తూ మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కన్నీటి పర్యంతం అయ్యారు. శ్రీకాకుళంలో టీడీపీకి వెన్నుదన్నుగా వస్తున్న గుండ కుటుంబం ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సిరావడంపై కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళంలో పార్టీ పురోగతి కోసం మాజీ మంత్రి అప్పలసూర్యనారాయణ, లక్ష్మీదేవి దంపతులు ఎంతో కృషి చేశారని చెబుతున్నారు. అయితే వయోభారం వల్ల గుండ అప్పలసూర్యనారాయణ ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారని, అయినప్పటికీ తన భార్యను ముందుంచి పెద్దదిక్కుగా పార్టీని నడిపించారని గుర్తు చేస్తున్నారు. ఆయన మరణం తర్వాత పార్టీ అండగా నిలవాల్సిందిపోయి మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని అవమానించేలా వ్యవహరించడంతోనే రాజీనామా నిర్ణయం తీసుకుందని విశ్లేషిస్తున్నారు.

**మేయర్ సీటుపై పేచీ**

గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీకి గుండ లక్ష్మీదేవి ప్రయత్నించారని చెబుతున్నారు. అయితే అధిష్టానం కొత్తవారికి యువతకు అవకాశం ఇవ్వాలనే ఆలోచనతో ప్రస్తుత ఎమ్మెల్యే శంకర్ కు టికెట్ ఇచ్చిందని చెబుతున్నారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవికి శ్రీకాకుళం నగర మేయర్ పదవి ఇస్తామని ఆశ పెట్టినట్లుగా చెబుతున్నారు. ఈ కారణంగా అప్పట్లో గుండ కుటుంబం కూడా అధిష్టానంతో రాజీ పడిందని అంటున్నారు. అయితే మాజీ మంత్రి అప్పలసూర్యనారాయణ మరణం, గుండ కుటుంబంలో రాజకీయంగా చురుగ్గా తిరిగే వారు లేరన్న ఆలోచనతో సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్ పట్టుబిగించినట్లు చెబుతున్నారు. లక్ష్మీదేవిని మేయర్ చేస్తే మరో అధికార కేంద్రం తయారు చేసినట్లు అవుతుందన్న భావనతో వ్యూహాత్మకంగా మేయర్ సీటును జనసేనకు వదిలేశారని అంటున్నారు. ఇది గమనించిన లక్ష్మీదేవి పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతుందని భావిస్తూ తెగతెంపులు చేసుకోవాలని నిర్ణయానికి వచ్చారని అంటున్నారు.

**విగ్రహం పెట్టనీయలేదన్న ఆవేదన**

ఇక టీడీపీకి మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి రాజీనామా చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని అంటున్నారు. ప్రధానంగా మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మరణించిన తర్వాత నగరంలో ఆయన విగ్రహం పెట్టాలని అభిమానులు భావించారని చెబుతున్నారు. ఈ ప్రతిపాదనను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినా, స్థానికంగా అడ్డంకులు సృష్టించడంపై మాజీ ఎమ్మెల్యే అసంతృప్తికి లోనరయ్యారని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఈ విషయంలో సానుకూలంగా ఉన్నప్పటికీ కలెక్టర్ ద్వారా స్థానిక నాయకులు అడ్డుకున్నారని మాజీ ఎమ్మెల్యే మీడియాకు తెలిపారు. దీంతో పార్టీలో 40 ఏళ్ల సేవలకు కూడా గుర్తింపు దక్కలేదన్న ఆవేదన ఆమెలో కనిపిస్తోందని అంటున్నారు.

**వైసీపీలో చేరతారా?**

టీడీపీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి భవిష్యత్తు రాజకీయాలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. టీడీపీ ఆవిర్భావం నుంచి పసుపు కండువాతోనే రాజకీయం చేసిన లక్ష్మీదేవి తాజా పరిణామాలతో వైసీపీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ తరఫున మేయర్ సీటు ఇస్తామని ఆ పార్టీ నుంచి ఆఫర్ ఉందని అంటున్నారు. ఈ కారణంతోనే లక్ష్మీదేవి రాజీనామా నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. అయితే లక్ష్మీదేవిని నచ్చజెప్పే ప్రయత్నాలు ఒకవైపు జరుగుతున్నాయని, మాజీ ఎమ్మెల్యేను టీడీపీ అంత తేలిగ్గా వదులుకోదని మరోవైపు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం రాజకీయం ఆసక్తికరంగా మారిందని చెబుతున్నారు.

# జగన్‌ను ర్యాగింగ్ చేసిన విజయసాయి!



**విజయవాడ ,అక్టోబరు 21 పెన్ పవర్:** మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి దసరా పండుగ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి సంబంధించిన ముహూర్తాన్ని, ఆశయాలను వెల్లడిస్తూ కీలక ప్రకటన చేశారు. ఈ క్రమంలో ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా కొత్త పార్టీ ఆవిర్భవించబోతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2 పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలకడం, కులపిచ్చి, మతపిచ్చి రాజకీయాలను రూపుమాపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. అలాగే రెడ్ బుక్ రాజ్యాంగం, రప్పారప్పా ఫ్యాక్షన్ల నుంచి విముక్తి కల్పించి, కరువు కాటకాలు, కరెంటు కోతలు లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తామని దసరా పండుగరోజు మాజీ ఎంపీ ప్రకటించారు.విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీ ప్రకటన తేదీని, ముహూర్తాన్ని ప్రకటించారు. అన్నీ పదకొండులు వచ్చేలా చూసుకున్నారు. గతంలో దసరాకే పార్టీ పెడతానని చెప్పిన ఆయన .. పార్టీ పెట్టే రోజును దసరా రోజునుప్రకటించారు. ఆ రోజును, ముహూర్తాన్ని చూస్తే ఆయన జగన్ రెడ్డిని ర్యాగింగ్ చేశారని సులువుగా అర్థమైపోతుంది. 11వ నెల 11వ తేదీన సరిగ్గా ఉదయం 11 గంటల 11 నిమిషాలకు విజయవాడలోని ఏ-కన్వెన్షన్‌లో నూతన పార్టీని ఘనంగా ఆవిష్కరించనున్నట్లు ప్రకటించారు.గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర పరాజయం పాలై కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అప్పట్నుంచి 11 అంటే వైసీపీ నేతలు ఉలిక్కి పడుతున్నారు. విపక్ష హోదా కూడా దక్కకుండా చేసిన ఆ 11 సంఖ్య జగన్‌కు, వైఎస్సార్సీపీ శ్రేణులకు రాజకీయంగా ఒక పెద్ద పీడకలగా మారింది. అలాంటి పచ్చి పుండుపై కారం చల్లేలా.. విజయసాయిరెడ్డి తన పార్టీ ప్రకటన ముహూర్తంలో నెల, తేదీ, గంటలు, నిమిషాలు అన్నీ కలిపి వరుసగా 11:11:11:11 వచ్చేలా పక్కాగా సెట్ చేశారు. గతంలో జగన్‌కు ఆర్థిక, రాజకీయ సలహాదారుగా నిలిచి లెక్కల మాస్టారు గా పేరుగాంచిన సాయిరెడ్డి.. ఇప్పుడు అదే లెక్కలతో జగన్ ఓటమి సంఖ్యను గుర్తుచేస్తూ పబ్లిక్‌గా ట్రోల్ చేశారుకేవలం ముహూర్తంతోనే ఆగకుండా పార్టీ ఎజెండా ద్వారా కూడా జగన్ పాలనను, వైఎస్సార్సీపీ మూలాలను విజయసాయిరెడ్డి తీవ్రంగా ఎద్దేవా చేశారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలికేలా.. రప్పరప్ప ఫ్యాక్షన్ల నుంచి విముక్తి కల్పించేలా.. జెన్-జీ నాయకుల తయారీ ఫ్యాక్టరీగా తమ పార్టీ వస్తోందని పోస్టర్‌లో పేర్కొనడం జగన్‌ను నేరుగా టార్గెట్ చేయడమే. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సొంత ప్రయోజనాలు చూసుకున్నారని, యువతను కేవలం జేజేలు కొట్టే గుంపులుగా మార్చారని దశకంఠుడి అవలక్షణాలంటూ 10 పాయింట్లతో జగన్ రాజకీయ తీరును ఉతికి ఆరేశారు. నిన్నటిదాకా తమతో ఉన్న ముఖ్య నేతే ఇలా 11 నంబర్‌తో వ్యంగ్యాస్త్రాలు సంధించడం తాడేపల్లి ప్యాలెస్‌కు మింగుడుపడటం లేదుకొన్ని రోజుల కిందట విజయసాయిరెడ్డి పార్టీ ఆవిర్భావం ప్రకటన చేయాల్సి ఉండగా.. అనారోగ్యం కారణంగా వాయిదా వేసుకున్నట్లు ప్రకటించారు. ఆయుర్వేద చికిత్స తీసుకుంటున్నానని, త్వరలోనే పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేస్తానన్నారు. అయితే వైసీపీ నుంచి బెదిరింపులకు పాల్పడటంతో ఆయన వెనక్కి తగ్గారని, మరికొన్ని వర్గాల వారు విజయసాయిరెడ్డిని భయపెట్టడంతో మాజీ ఎంపీ వెనక్కి తగ్గారని ప్రచారం జరిగింది. అయితే తాను పార్టీ పెట్టడంలో వెనక్కి తగ్గేదిలేదని, తనను ఎవరూ బెదిరించలేదన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోసం కచ్చితంగా తన పోరాటం కొనసాగుతుందన్నారు.

# అలసటతో టీమిండియా.. సొంతగడ్డపై కివీస్ జోరు.. తొలి టీ20 రసవత్తరం

**భారత్-న్యూజిలాండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్**

**తొలి మ్యాచ్‌కు క్రైస్ట్‌చర్చ్ ఆతిథ్యం**

**బుమ్రా, హార్దిక్ లేకుండానే భారత్ బరిలోకి**

**ప్రయాణ అలసట నుంచి కోలుకోవాల్సిన టీమిండియా**

**న్యూజిలాండ్ పేస్ బౌలింగ్‌తో భారత్‌కు సవాల్**



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌కు భారత్ సిద్ధమైంది. అయితే, ఈసారి టీమిండియాకు ఎదురయ్యేది సాధారణ సవాల్ కాదు. వరుస ప్రయాణాలతో అలసట, కీలక ఆటగాళ్ల గైర్హాజరు, పేసర్లకు అనుకూలించే పరిస్థితులు.. ఇలా ఎన్నో సవాళ్లు భారత జట్టుకు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు, సొంతగడ్డపై బలంగా కనిపిస్తున్న న్యూజిలాండ్ తొలి మ్యాచ్‌లోనే పైచేయి సాధించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం క్రైస్ట్‌చర్చ్‌లో జరగనున్న తొలి టీ20 ఆసక్తికరంగా మారింది.

భారత జట్టుకు ఈ సిరీస్‌కు ముందు విశ్రాంతి తీసుకునే అవకాశం పెద్దగా లభించలేదు. అక్టోబర్ 3న జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన అనంతరం, అక్టోబర్ 6 నుంచే వెస్టిండీస్‌తో స్వదేశంలో టీ20 సిరీస్ ఆడింది. బెంగళూరులో అక్టోబర్ 17న జరగాల్సిన నిర్ణయాత్మక మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో ఆ సిరీస్ 2-2తో ముగిసింది. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు చేరుకున్న భారత జట్టుకు క్రైస్ట్‌చర్చ్‌లో ఒక్కటే ప్రాక్టీస్ సెషన్ లభించింది. ప్రయాణ అలసట నుంచి కోలుకోవడం ఆటగాళ్లకు కీలకం కానుంది.జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండటం భారత్‌కు ఎదురుదెబ్బ. టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. హార్దిక్ మాత్రం మార్చిలో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. దీంతో బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ జట్టు కూర్పుపై మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది.మరోవైపు, న్యూజిలాండ్ జట్టు ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఇటీవల భారత్‌లో టెస్టు, వన్డే సిరీస్‌లను గెలిచిన ఆ జట్టు.. ఈసారి తమ ప్రధాన ఆటగాళ్లలో ఎక్కువమందితో బరిలోకి దిగుతోంది. గాయాల కారణంగా మార్క్ చాప్‌మన్, రచిన్ రవీంద్ర అందుబాటులో లేకపోయినా, ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్, డెవాన్ కాన్వే వంటి ఆటగాళ్లతో టాప్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది. ముఖ్యంగా స్వదేశంలో అలెన్ దూకుడు భారత్ బౌలర్లకు పరీక్షగా మారొచ్చు. జాకబ్ డఫీ, మాట్ హెన్రీ, ఆడమ్ మిల్నే, లాకీ ఫెర్గూసన్ వంటి పేసర్లు న్యూజిలాండ్ బౌలింగ్‌కు అదనపు బలం.భారత తుది జట్టు ఎంపిక కూడా ఆసక్తికరంగా మారింది. ఆసియా వెలుపల స్పిన్ ఆల్‌రౌండర్ల ప్రభావం తగ్గే అవకాశం ఉండటంతో నమన్ ధీర్ స్థానంలో నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే ఇద్దరికీ అవకాశం కల్పించే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. తిరిగి జట్టులోకి వచ్చిన భువనేశ్వర్ కుమార్ ఆడే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ సాధించిన వరుణ్ చక్రవర్తి స్థానంలో మూడో పేసర్‌గా ప్రిన్స్ యాదవ్‌ను తీసుకుంటారా అన్నది చూడాలి.

క్రైస్ట్‌చర్చ్‌లో మ్యాచ్ ప్రారంభమయ్యే రాత్రి 8 గంటల సమయానికి చలి పెరిగే అవకాశం ఉంది. సీజన్ ప్రారంభంలో ఉండే తాజా పిచ్ పేసర్లకు సహకరించొచ్చు. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం కూడా ఉండే అవకాశంతో టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్‌కు మొగ్గు చూపవచ్చు.

అయితే, గత రికార్డులు భారత్‌కు కొంత ఊరటనిస్తున్నాయి. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి రెండు ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లను భారత్ గెలుచుకుంది. 2020 జనవరి నుంచి ఇప్పటివరకు ఇరు జట్ల మధ్య పూర్తయిన 20 టీ20ల్లో 16 మ్యాచ్‌ల్లో టీమిండియాదే విజయం. వ్యక్తిగతంగా ఇషాన్ కిషన్‌పైనా అందరి దృష్టి ఉంది. ఈ క్యాలెండర్ ఏడాదిలో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా సూర్యకుమార్ యాదవ్ పేరిట ఉన్న 1,164 పరుగుల రికార్డును అధిగమించాలంటే ఇషాన్ మరో ఏడు పరుగులు చేయాలి. ప్రేక్షకులతో కిక్కిరిసే హాగ్లీ ఓవల్‌లో ఈ రికార్డు సాధిస్తాడా అన్నది ఆసక్తికరం.మ్యాచ్ వివరాలు: అక్టోబర్ 22, గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం. వేదిక క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్. టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానళ్లలో, ఆన్‌లైన్‌లో సోనీ ౽×ఎ యాప్, వెబ్‌సైట్‌లో ప్రత్యక్ష ప్రసారం చూడవచ్చు.

# టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ.. ఐపీఎల్ 2027 వరకు హార్దిక్ పాండ్యా దూరమేనా?

- **ఐపీఎల్ 2027 వరకు ఆటకు పాండ్యా దూరమయ్యే అవకాశం ఉందంటున్న నివేదికలు**
- **బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చికిత్స**
- **మరో మూడు వారాల తర్వాత జాగింగ్ ప్రారంభించే అవకాశం**
- **ఆ తర్వాత ఎనిమిది వారాల్లో పరుగుల సాధన క్రమంగా పెంపు**
- **శ్రీలంక, జింబాబ్వే సిరీస్‌లకు దూరమయ్యే ప్రమాదం**



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అభిమానులకు నిరాశ కలిగించే వార్త. అతడు మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని ఓ నివేదిక వెల్లడించింది. కాలి కండరాల లోపలి భాగంలో ఏర్పడిన స్ట్రెస్ గాయం నుంచి కోలుకుంటున్న హార్దిక్.. వచ్చే ఏడాది మార్చిలో ప్రారంభమయ్యే అవకాశం ఉన్న ఐపీఎల్ 2027 వరకు పోటీ క్రికెట్‌కు దూరంగా ఉండొచ్చని తెలిపింది. అయితే, అతడి పునరాగమనంపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు.ప్రస్తుతం హార్దిక్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాస చికిత్స తీసుకుంటున్నాడు. 'దైనిక్ జాగరణ్' కథనం ప్రకారం.. అతడి వైద్య నివేదికలను గత వారం డాక్టర్ దిన్‌షా పార్దివాలా పరిశీలించారు. వైద్యుల సూచనల మేరకు దశలవారీగా ఫిట్‌నెస్ సాధించే కార్యక్రమాన్ని హార్దిక్ కొనసాగిస్తున్నాడు.పునరావాస ప్రణాళిక ప్రకారం మరో మూడు వారాల తర్వాత అతడు నెమ్మదిగా జాగింగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ఆ తర్వాతి ఎనిమిది వారాల్లో పరుగెత్తే సమయాన్ని, తీవ్రతను క్రమంగా పెంచనున్నారు. గాయంపై మళ్లీ ఒత్తిడి పడకుండా స్ట్రెంత్ ట్రైనింగ్‌ను కూడా జాగ్రత్తగా పెంచుతున్నారు. పూర్తి స్థాయి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించడానికి ఎంత సమయం పడుతుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు.

ఈ పరిస్థితి కొనసాగితే డిసెంబర్ 13 నుంచి ప్రారంభం కానున్న శ్రీలంకతో వన్డేలు, టీ20ల సిరీస్‌కు హార్దిక్ దూరమయ్యే అవకాశం ఉంది. జనవరి 3 నుంచి జరగనున్న జింబాబ్వేతో వన్డే సిరీస్‌లోనూ ఆడకపోవచ్చని నివేదిక పేర్కొంది. ఇప్పటికే అతడు న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక కాలేదు. 2026లోనూ హార్దిక్ పలు సిరీస్‌లకు దూరమయ్యాడు. అతడు చివరిసారిగా ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున మే నెలలో మ్యాచ్ ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో చివరిసారిగా మార్చిలో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో కనిపించాడు. హార్దిక్ త్వరగా కోలుకోవడం టీమిండియాకు కీలకం కానుంది.

# ఐపీఎల్ రికార్డుల వీరుడు.. ఇక ఢిల్లీ స్పిన్నర్లకు గురువు



భారత మాజీ లెగ్ స్పిన్నర్, ఐపీఎల్ రికార్డుల వీరుడు అమిత్ మిశ్రా తన క్రికెట్ ప్రస్థానంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు. రాబోయే 2027 ఐపీఎల్ సీజన్‌కు గాను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా అతడు నియమితులయ్యాడు.

విశేషమేమిటంటే.. 2008లో తన ఐపీఎల్ ప్రయాణాన్ని ఏ జట్టుతో అయితే ప్రారంభించాడో, అదే జట్టుతో ఇప్పుడు కోచింగ్ కెరీర్‌ను మొదలుపెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ అధికారికంగా ప్రకటించింది.ఈ నియామకం పై అమిత్ మిశ్రా సంతోషం వ్యక్తం చేశాడు. "ఢిల్లీ దిల్ వాలోం కీ హై (ఢిల్లీది పెద్ద మనసు). నేను తొలిసారి ఐపీఎల్ ఆడినప్పుడు ఢిల్లీ జట్టులో భాగమయ్యాను. ఇప్పుడు నా కోచింగ్ కెరీర్‌ను కూడా ఢిల్లీతోనే ప్రారంభిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఢిల్లీ నా గుండెచప్పుడు. ఎన్నో ఏళ్లుగా ఢిల్లీ అభిమానులు ఎదురుచూస్తున్న ఆనందాన్ని, విజయాన్ని వారికి అందించడానికి గట్టిగా ప్రయత్నిస్తాం" అని ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియోలో మిశ్రా పేర్కొన్నాడు.43 ఏళ్ల అమిత్ మిశ్రా 2025 సెప్టెంబర్‌లో అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఐపీఎల్‌లో కోచింగ్ బాధ్యతలు చేపట్టడం అతనికి ఇదే తొలిసారి. తన ఫ్లైటెడ్, స్లో లెగ్ బ్రేక్‌లతో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన మిశ్రాకు ఐపీఎల్‌లో అద్భుతమైన రికార్డు ఉంది. ఈ లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు (2008, 2011, 2013) సాధించిన ఏకైక బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 2008 నుంచి 2024 వరకు ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ (గతంలో డేర్‌డెవిల్స్), డెక్కన్ ఛార్జర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 162 మ్యాచ్‌లలో 7.37 ఎకానమీ రేటుతో 174 వికెట్లు పడగొట్టాడు.గత కొన్ని సీజన్లుగా పేలవ ప్రదర్శనతో నిరాశపరుస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్, జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసే పనిలో పడింది. గత సీజన్‌లో ఆరో స్థానంలో నిలిచిన ఈ జట్టు ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ గెలవలేదు. ఈ క్రమంలోనే భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీని కొత్త హెడ్ కోచ్‌గా నియమించింది.



## దుర్గా అష్టమి మరియు మహా నవమి కోసం సీరత్ కపూర్ బ్లాక్ కోచర్‌లో స్టన్స్

# దేవరకొండ ఇప్పుడు చేయాల్సిందేంటి?



ఒక సినిమా కోసం హీరో ఎంత కష్టపడ్డారనేది మెయిన్. కానీ ఆ కష్టం ప్రేక్షకులకు ఎంతవరకు నచ్చిందన్నదే రిజల్ట్ డిసైడ్ చేస్తుంది. విజయ్ దేవరకొండ విషయంలో ఇదే డిస్కస్ చేసుకోవాల్సిన విషయం. రణబాలిలో ఆయన యాక్టింగ్ కు మంచి మార్కులే పడుతున్నా.. కొన్ని విషయాల్లో మాత్రం ప్రేక్షకులకు అసంతృప్తి ఉంది. దీంతో నటుడిగా నిరూపించుకున్న ఆయన.. సెలక్షన్ లో జాగ్రత్తగా ఉండాల్సిన సమయం వచ్చిందా అనే ప్రశ్న వినిపిస్తోంది.

నిజానికి రణబాలిలో విజయ్ దేవరకొండ తన పాత్ర కోసం చాలా కష్టపడ్డారు. రోల్ కు తగ్గట్టుగా కనిపించడం దగ్గర నుంచి యాక్షన్ సీన్స్, డైలాగులు చెప్పే విధానం వరకు తనదైన ముద్ర వేశారు. రణబాలి రోల్ లో చూపించిన ఇంటెన్సిటీ సినిమాకు మెయిన్ అసెట్ గా నిలిచింది. రష్మిక మందన్నా కూడా తన పాత్రకు న్యాయం చేశారు. డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ సెలెక్ట్ చేసుకున్న బ్యాక్ డ్రాప్, రూపొందించిన కొన్ని సీన్స్, క్లైమాక్స్ అట్రాక్ట్ చేస్తున్నాయి.

అయితే మంచి స్టోరీ ఉన్నంత మాత్రాన సినిమా మొత్తం ప్రేక్షకులను కట్టిపడేయలేదని ఆ మూవీ మరోసారి గుర్తు చేసింది. కొన్ని చోట్ల స్టోరీ స్లోగా సాగడం, సినిమా రన్ టైమ్ ఎక్కువగా అనిపించడం ఇబ్బందిగా మారాయి. బ్రిటిష్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను చూపించే క్రమంలో వైలెన్స్ కూడా ఎక్కువైంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలోనూ మరింత స్ట్రాంగ్ వర్క్ ఉంటే బాగుండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అంటే విజయ్ యాక్టింగ్ కంటే, ప్రేక్షకులకు నచ్చేలా మూవీ తీర్చిదిద్దడంలోనే సమస్య ఉందని చెప్పొచ్చు. అయితే విజయ్ కు ప్రస్తుతం మంచి అవకాశాలున్నాయి. రౌడీ జనార్దన, దర్శకుడు శౌర్యువ్ తో చేయనున్న సినిమాలు లైనప్ లో ఉన్నాయి. ఆ రెండు చిత్రాలు వేర్వేరు బ్యాక్ డ్రాప్స్ లో రూపొందుతున్నాయి. ఒకటి గ్రామీణ వాతావరణంలో సాగే మాస్ యాక్షన్ కథ కాగా, మరొకటి ఎమోషన్స్ తో కూడిన ఫాంటసీ స్టోరీ.అందుకే విజయ్ ఇప్పుడు చేయాల్సింది కొత్త స్టోరీలను ఎంచుకోవడం మాత్రమే కాదు.

అందులో కొన్ని మార్పులు చేసుకోవాలి. స్టోరీలో కొత్తదనం ఉందా, తన పాత్రకు స్ట్రెంత్ ఎంత, ప్రేక్షకులు మొదటి నుంచి చివరి వరకు ఆసక్తిగా చూస్తారా అనే విషయాలను ముందుగానే పరిశీలించాలి. దర్శకుడి ఆలోచన ఎంత బాగున్నా, అది స్క్రీన్ పై అంతే స్ట్రాంగ్ కనిపించేలా ఉండాలి. ఇక విజయ్ లో కొత్త కథలు చేయాలనే ఆసక్తి కనిపిస్తుంది, మంచి క్రేజ్ కూడా ఉంది.

ఆ రెండింటినీ కలిపి ముందుకు వెళ్లడం ఇప్పుడు చాలా అవసరం. కేవలం భారీ బ్యాక్ డ్రాప్, కొత్త లుక్, ఎక్కువ యాక్షన్ ఉంటే సినిమా సక్సెస్ అవుతుందని అనుకోకూడదు. స్ట్రాంగ్ స్టోరీ, ఎమోషన్స్, స్పీడ్ స్క్రీన్ ప్లే కూడా అంతే ముఖ్యం. అందుకే ఇప్పుడు ఆయన ఫోకస్ పెట్టాల్సింది స్టోరీల సెలక్షన్ తోపాటు అవి స్క్రీన్ పై ఎలా చూపిస్తారనే విషయంపై కూడా. విజయ్ నెక్స్ట్ సినిమాల్లో చిన్న చిన్న ఛేంజెస్ చేసుకుంటే కచ్చితంగా మంచి రిజల్ట్ రావొచ్చు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com